Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ — తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 130 | హైదరాబాద్ | గురువారం 02 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



# అమరావతి బిల్లుపై చర్చలో పరస్పర విమర్శలు

విభజన హామీల అమలుపై కాంగ్రెస్ సభ్యుల ఆరోపణలు

భారాస, కాంగ్రెస్‌లే కారణమంటూ కిషన్‌రెడ్డి ఎదురుదాడి

ఏపీ రాజధాని చట్టబద్ధతకు అందరి మద్దతు

దిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చ తెలంగాణ ఎంపీల మధ్య వాగ్వాదాలకు దారితీసింది. బిల్లుకు అందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించినా.. విభజన హామీల విషయంలో పరస్పరం మాటలు రువ్వుకున్నారు. బుధవారం మధ్యాహ్నం చర్చలో కాంగ్రెస్ ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, గడ్డం వంశీకృష్ణ, మల్లురవిలు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కు చేయూతనిస్తున్న కేంద్రం తెలంగాణకు మాత్రం అన్యాయం చేస్తోందని ఆరోపించారు. దాన్ని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఖండించారు. రాష్ట్రానికి అన్యాయం జరగడానికి గత పదేళ్ల భారాస, గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలే కారణమని ఎదురుదాడి చేశారు. ఈ నేపథ్యంలో పరస్పర విమర్శలు, ఖండనల క్రమం కొనసాగింది.

## తెలంగాణకూ నిధులివ్వండి

తొలుత ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ఏపీలో విలీనం చేసిన ఖమ్మం జిల్లాలోని మండలాలను మళ్లీ తెలంగాణలో కలపాలని కోరారు. 'విభజన హామీలేవీ అమలు కాలేదు. ఆంధ్రప్రదేశ్‌కు నిధుల కేటాయింపుపై మాకేమీ అభ్యంతరం లేదు. మేం కూడా రీజినల్ రింగ్‌రోడ్డు, కొత్త ఎయిర్‌పోర్టులు, మూసీ ఆధునికీకరణ, కేటీపీఎస్‌లకు ఆర్థికసాయం కోరుతున్నాం. ఏపీలో కలిపిన భద్రాచలం అసెంబ్లీ పరిధిలోని నాలుగు గ్రామపంచాయతీల పరిస్థితి అటూఇటూ కాకుండా పోయింది. రెండు రాష్ట్రాలూ నిధులు పొందాలి' అని రఘురాంరెడ్డి పేర్కొన్నారు. కేంద్రం ఆంధ్ర ప్రదేశ్‌కు సాయం చేసినట్లుగా తెలంగాణ కు చేయడం లేదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆక్షేపించారు. 'ఏపీ ప్రతిపాదించిన

- మిగతా 2వ పేజీలో



# త్రివేండ్రం కమ్యూనిస్టు, ఢిల్లీ కమ్యూనలిస్టు

## కేరళ సీఎం విజయన్, ప్రధాని మోదీపై సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం

వారిద్దరినీ ఓడిస్తేనే కేరళకు మంచి రోజులు.. లెఫ్ట్ ఫ్రంట్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టే..

కేరళలో రేవంత్ ఎన్నికల ప్రచారం.. సీఎంవ్యాఖ్యలను తప్పుబట్టిన కూనంనేని

ఏప్రిల్ 01 (ప్రజాతీర్పు)

కేరళలో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్)కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టేనని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీ కమ్యూనలిస్టు ప్రధాని నరేంద్ర మోదీ, తివేంద్రం కమ్యూనిస్టు ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ఓడగొడితేనే కేరళకు మంచి రోజులు వస్తాయన్నారు. మోదీ–విజయన్‌లవి విభిన్న భావజాలాలైనా, భావాలొక్కటేనని, ఎల్డీఎఫ్–బీజేపీ మధ్య ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న రేవంత్ రెడ్డి కేరళలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్రివేంద్రం, నేమం, భరతన్నూర్, అలెప్పీ, కాయకుళం నియోజకవర్గాల్లో రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ కేరళ సీఎం పినరయి విజయన్‌ను ప్రధాని మోదీతో పోల్చారు. ప్రధాని మోదీకి, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదని, విజయన్ ద్వారా కేరళ భవిష్యత్తును అపహరించాలని మోదీ చూస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లను కేరళలోకి రానీయకుండా లక్ష్మణ రేఖ గీసింది యూడీఎఫ్ మాత్రమేనని అన్నా రు. కేరళ ప్రజలు బీజేపీ, ఎల్డీఎఫ్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎవరినైనా బీజేపీ ప్రభుత్వం ఈడీ, సీబీఐతో వేధిస్తుందని, విజయన్‌సర్కారుపై ఈగ కూడా వాలనీయదని ఆరోపించారు. కేరళ సమగ్రాభివృద్ధి యూడీఎఫ్ లక్ష్యమన్నారు.

## మలయాళంలో పలకరింపు

గత పన్నెండేళ్లుగా ఢిల్లీలో... పదేళ్లుగా కేరళలో పరిస్థితులు పూర్తిగా దిగజారాయని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో మోదీ, కేరళలో విజయన్ డబుల్ ఫెయిల్యూర్‌గా నిలిచారని ధ్వజమెత్తారు. ఇరువురి సిద్ధాంతాలు వేరైనా వైఫల్యాలు మాత్రం ఒకేలా ఉన్నాయని మండిపడ్డారు. నిరుద్యోగంతో ఇక్కడి యువత ఇబ్బంది పడుతోందని, అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు. సోనియా గాంధీ దత్తత తీసుకున్న తెలంగాణ అభివృద్ధి మార్గంలో పయనిస్తోందని.. కేరళ

- మిగతా 2వ పేజీలో

# టార్గెట్..హరీష్..!

## అసెంబ్లీ వేదికగా సీఎం ఆరోపణలు.. తిప్పికొట్టని బీఆర్ఎస్ అధిష్ఠానం

- ఒంటరిని చేసే వ్యూహమా?
- తన్నీరును బలహీనపరిస్తే లాభం ఎవరికి?
- దీని వెనుక మాజీ మంత్రి కేటీఆర్ హస్తం
- బలం చేకూరుస్తున్న సంజయ్ ఆరోపణలు





(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

రాజకీయాల్లో ఎక్కడైనా అధికార ప్రతిపక్షం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటాయి. ఒకరిని మరొకరు టార్గెట్ చేసుకుంటారు. అది పార్టీలపరంగా ప్రభుత్వ పరంగా ఉండటం సహజం. తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు సరికొత్త మలుపు తీసుకున్నాయి. నిన్నటి వరకు నువ్వా.. నేనా అంటూ సాగిన అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పోరులో ఇప్పుడు మాజీ మంత్రి.. ట్రబుల్ షూటర్‌గా పేరొందిన హరీశ్‌రావు టార్గెట్‌గా మారారనే వాదన వినిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మిగతా 2వ పేజీలో



# జనగణన షురూ!

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ సహా 8 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనగణన ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా సెల్ఫ్--ఎన్యూమరేషన్(స్వీయ నమోదు) కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. ప్రజలు తమ వివరాలను అందజేస్తున్నారు. ఈ సమాచారాన్ని ంవ. ఎవఅంబం. స్త్రశీజ. ఱఅ పోర్టల్‌లో పొందుపరుస్తున్నారు. సెల్ఫ్--ఎన్యూమరేషన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్‌తోపాటు ఇతర అధికారుల సమక్షంలో ఆమె తన వివరాలను పోర్టల్‌లో పొందుపర్చారు. ప్రధాని మోదీ సైతం ఈ ప్రక్రియను స్వయంగా పూర్తిచేశారు. దేశ ప్రజలంతా జనగణనలో ఉత్సాహంగా పాలుపంచుకోవాలని మోదీ 'ఎక్స్'లో పిలుపునిచ్చారు. ప్రజా సాధికారతకు జనగణన అత్యంత కీలకమని స్పష్టంచేశారు.

## 16 భాషల్లో జనగణన యాప్

15 రోజులపాటు సెల్ఫ్–ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. ఈసారి జనగణనను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నారు. జనగణన మొత్తం రెండు దశల్లో జరుగుతుంది. తొలి దశలో హౌస్ లిస్టింగ్ లేదా హౌసింగ్

- మిగతా 2వ పేజీలో

# అస్సాంలో మూడోసారి.. మేమే!



- కాంగ్రెస్ యువరాజుకు
- వందోసారి ఓటమి తథ్యం
- అస్సాం ఎన్నికల ప్రచారంలో
- తేల్చిచెప్పిన ప్రధాని మోదీ

గువాహటి: అస్సాంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చొరబాటుదార్ల రక్షణ కోసం చట్టం తీసుకొస్తారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ కుట్రలను సాగనిచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఆయన బుధవారం అస్సాంలో పర్యటించారు. ధెమా జీ జిల్లాలోని గోగాముఖ్, బిశ్వనాథ్ జిల్లాలోని బెహాలీలో ఎన్నికల ప్రచార సభల్లో ప్రసంగించారు. మెజార్టీ ప్రజల ను మైనార్టీలుగా మార్చేసి, చొరబాటుదార్లను శాశ్వతంగా ఓటుబ్యాంకుగా మార్చుకోవడమే కాంగ్రెస్ అసలు లక్ష్యమని

- మిగతా 2వ పేజీలో



# వాణిజ్య సిలిండర్‌పై మళ్లీ బాదుడు

- రూ.195.50 మేర పెంచిన చమురు సంస్థలు
- రూ.2,320కి చేరుకున్న కమర్షియల్ సిలిండర్ ధర
- ప్రీమియం పెట్రోల్‌పై లీటరుకు రూ.11 వడ్డన
- ప్రీమియం డీజిల్ మీద లీటరుకు రూ.1.50
- పెరిగిన విమాన ఇంధన ధరలు..

- 2లో

# నాటోకు రాం రాం

ఇరాన్‌పై యుద్ధంలో సహకరించడం లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మండిపాటు

2 వారాల్లో యుద్ధాన్ని ముగిస్తామని ప్రకటన

యుద్ధంతో మాకు సంబంధం లేదు: బ్రిటన్



వాషింగ్టన్/టెహ్రాన్, ఏప్రిల్ 1: నాటో (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) నుంచి అమెరికా వైదొలగనుందా?. మిత్రదేశాల కూటమికి రాం రాం చెప్పాలని ఆలోచిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. ఇరాన్‌పై యుద్ధంలో నాటో దేశాలు తమకు సహకరించడం లేదని, అందుకే ఆ కూటమి నుంచి తప్పుకునేందుకు

- మిగతా 2వ పేజీలో

# అమరావతి బిల్లుపై చర్చలో పరస్పర విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు వస్తే తెలంగాణకు హక్కు కింద దక్కాల్సిన 200 టీఎంసీల నీటి మళ్లింపు జరుగుతుంది. ఉత్తర తెలంగాణ కరవు కోరల్లో చిక్కుకుంటుంది. ఏపీలో 7 నుంచి 9 దాకా ఎయిర్‌పోర్టులున్నా.. తెలంగాణలో ఒక్కటే ఉంది. ఏపీలోని రైల్వే ప్రాజెక్టులకు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ.. తెలంగాణకు చిన్నచిన్న ప్రాజెక్టులు మాత్రమే ఇస్తున్నారు. తెలంగాణ రైతులకు జరుగుతున్న నష్టాన్ని పూడ్చడానికి ఆర్ఎఫ్‌సీఎల్‌ను విస్తరించాలి' అని డిమాండ్ చేశారు.

### నిరసన తెలుపుతున్న మల్లురవి, గడ్డం వంశీకృష్ణ
### హామీల అమలుకు ప్రాధాన్యం ఇవ్వండి: మల్లు రవి

నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. తాము అమరావతి బిల్లుకు మద్దతు పలుకుతున్నామని, అదే సమయంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. 'ఈ బిల్లు కోసం చొరవ తీసుకున్నట్లుగానే తెలంగాణకు ఇచ్చిన హామీల అమలుకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర మంత్రులను కోరుతున్నా. తెలంగాణకు కొత్త ఎయిర్‌పోర్టులు ఇవ్వాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడికి మా సీఎం రేవంత్‌రెడ్డి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించారు. కానీ మేం ఏమీ అడగడంలేదని కిషన్‌రెడ్డి ఆరోపించడం దురదృష్టకరం' అని విమర్శించారు.

### తెలంగాణను నవ్వులపాలు చేసేలా కాంగ్రెస్ పాలన: కిషన్‌రెడ్డి

కాంగ్రెస్ ఎంపీల ఆరోపణలను కిషన్‌రెడ్డి తన ప్రసంగంలో ఖండించారు. తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందే కాంగ్రెస్ అని.. ప్రధాని మోదీ దాన్ని సరిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. 'ఏపీలో 8 ఎయిర్‌పోర్టులను గతంలో కాంగ్రెస్ పార్టీయే ఏర్పాటు చేసింది. అదే సమయంలో తెలంగాణలో ఒకే ఎయిర్‌పోర్టు ఉండటం ఎవరి పొరపాటని ప్రశ్నిస్తున్నా. మోదీ వచ్చిన తర్వాత భోగాపురంలో అద్భుతమైన ఎయిర్‌పోర్టు నిర్మితమవుతోంది. కానీ కొత్తగూడెం, ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్‌పోర్టుల కోసం పదేళ్ల అధికారంలో ఉన్న భారాస భూమి కేటాయించలేదు. వరంగల్‌లో ఎయిర్‌పోర్టు కోసం నేను గతంలో లేఖలు రాస్తే ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం అనుమతివ్వలేదు. నరేంద్రమోదీ వచ్చిన తర్వాత 42 రైల్వేస్టేషన్లు ఏకకాలంలో పునరభివృద్ధి చేస్తున్నాం. 11 ఏళ్లలో రూ.1.30 లక్షల కోట్లతో రాష్ట్రంలో కొత్తగా 3 వేల కి.మీ. మేర జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. కాంగ్రెస్ మాత్రం.. ప్రజల పోరాటాన్ని నవ్వులపాలు చేసేలా వ్యవహరిస్తోంది. ఏపీ రాజధానిగా అమరావతికి తెలంగాణ ప్రజల తరఫున మనస్ఫూర్తిగా మద్దతిస్తున్నాను. ఈ నగరం కూడా అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నా. రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా మెలగుతూ.. అభివృద్ధిలో పోటీపడాలి' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.


# వాణిజ్య సిలిండర్‌పై మళ్లీ బాదుడు

- రూ.195.50 మేర పెంచిన చమురు సంస్థలు
- రూ.2,320కి చేరుకున్న కమర్షియల్ సిలిండర్ ధర
- ప్రీమియం పెట్రోల్‌పై లీటరుకు రూ.11 వడ్డన
- ప్రీమియం డీజిల్ మీద లీటరుకు రూ.1.50
- పెరిగిన విమాన ఇంధన ధరలు..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర మరోసారి పెరిగింది. 19 కిలోల సిలిండర్ ధరను రూ.195.50 మేర పెంచుతూ ప్రభుత్వరంగ చమురు సంస్థలు బుధవారం నిర్ణయం తీసుకున్నాయి. దీంతో హైదరాబాద్‌లో సిలిండర్ ధర పన్నులు కలుపుకొని రూ.2,320కి చేరుకుంది. ప్రీమియం, బ్రాండెడ్ పెట్రోల్, డీజిల్ ధరలను కూడా చమురు కంపెనీలు పెంచాయి. ఢిల్లీలో ప్రీమియం పెట్రోల్(ఎక్స్‌పీ 100) ధరను లీటరుకు రూ.11 పెంచడంతో రూ.160కి చేరుకోగా, ఎక్స్‌ట్రాగ్రీన్ డీజిల్ ధర లీటరుకు రూ.1.50 పెరిగి రూ.92.99కి చేరింది. విమాన ఇంధన (ఏటీఎఫ్) ధర 114 శాతం పెరిగి కిలో లీటరుకు రూ.2.07 లక్షలకు చేరుకుంది. అయితే, ఇది అంతర్జాతీయ విమాన సర్వీసులకే వర్తిస్తుంది. దేశీయ సర్వీసులకు ఇంధనం ధర పెంపును 8.5 శాతానికే పరిమితం చేశారు. వాటికి కిలోలీటరు ఇంధనం ధర రూ.1,04,927కి పెరిగింది. ఇక సాధారణ పెట్రోల్, డీజిల్, గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరల్లో ఎటువంటి మార్పులు లేవు. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో.. సహజవాయువు దిగుమతులపై నీలినీడలు కమ్ముకున్నాయి. దీంతో మార్చి 1వ తేదీన వాణిజ్య సిలిండర్ ధరను రూ.114 మేర పెంచారు. మార్చి 7న 14.2 కిలోల గృహవినియోగ సిలిండర్ ధరను రూ.60 మేర పెంచిన విషయం తెలిసిందే. కాగా, విమాన ఇంధనం ధర పెంపుతో దేశీయ, అంతర్జాతీయ సర్వీసుల మీద అదనపు ఇంధన రుసుం వసూలు చేయనున్నామని, ఇది కనిష్ఠంగా రూ.250 నుంచి గరిష్ఠంగా రూ.10 వేల వరకు ఉంటుందని ఇండిగో సంస్థ ప్రకటించింది. విమాన టికెట్ల ధరలు ఈ మేరకు పెరగనున్నాయి. యుద్ధం నేపథ్యంలో ఇప్పటికే ఇండిగో సంస్థ ప్రయాణికుల నుంచి ఇంధన రుసుం వసూలు చేస్తోంది. ప్రస్తుత పెంపు దీనికి అదనం. ఇతర విమానయాన కంపెనీలు కూడా టికెట్ల రేట్లు పెంచే అవకాశం ఉంది.

# త్రివేండ్రం కమ్యూనిస్టు, ఢిల్లీ కమ్యూనలిస్టు

(మొదటి పేజీ తరువాయి)



కూడా అలానే ముందుకు వెళ్లాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. కేరళ అభివృద్ధికి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వం వహిస్తారని, వారిద్దరూ కేరళ కుటుంబ సభ్యుల్లా మారారని తెలిపారు. ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్ ఓ సినిమాలో చెప్పిన 'నీ పో మోనే.. దినేశా..' తరహాలో 'నీ పో మోనే విజయన్, యువర్ టైమ్ ఈజ్ ఓవర్' (విజయన్ నీ సమయం అయిపోయింది.. వెళ్లిపో) అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. రేవంత్ మలయాళంలో పలకరించడంతో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. రాత్రికి ఎర్నాకులంలో బస చేసిన రేవంత్ గురువారం కూడా కేరళ ప్రచారంలో పాల్గొననున్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా రేవంత్‌తో కలిసి రోడ్‌షోలకు హాజరయ్యారు.

కేరళ సీఎం, మార్క్సిస్టు నేత పినరయి విజయన్‌ను ఉద్దేశించి రేవంత్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షంగా ఉన్న సీపీఐ తప్పుపట్టింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా విధానాలపై రేవంత్ విమర్శలు చేయొచ్చు కానీ, వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సరైంది కాదని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆక్షేపించారు. మోదీని విమర్శించవచ్చు కానీ, విజయన్‌ను మోదీతో పోల్చడం కూడా సరైంది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహిస్తున్న ఇండియా కూటమిలో వామపక్షాలు కూడా కీలక భాగస్వాములనే విషయాన్ని రేవంత్ గుర్తు పెట్టుకోవాలని కూనంనేని వ్యాఖ్యానించారు.

# టార్గెట్..హరీష్..!

(మొదటి పేజీ తరువాయి)



వ్యూహాత్మకంగా మాజీ మంత్రి హరీశ్‌రావును ఒంటరిని చేస్తున్నారని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పట్ల అంతగా స్పందించడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి చేసే విమర్శలు, విసిరే సవాళ్లు ప్రధానంగా హరీష్ రావుపైనే ఉండటం చూస్తే ఈ ఆరోపణలకు బలం చేకూరుతోంది. అంతేకాకుండా కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం సీఎం రేవంత్‌రెడ్డికి, మాజీ మంత్రి కేటీఆర్‌కు మధ్య ఓ అవగాహన ఉందని, అందువల్లే సీఎం హరీశ్‌ను టార్గెట్ చేశారని బలమైన ఆరోపణ చేశారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఆయన చేసిన ఆరోపణ అంత తేలిగ్గా కొట్టి పారేయలేమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. సీఎం రేవంత్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారు. కాళేశ్వరం కాదు కూలేశ్వరం అంటూ తీవ్రంగా వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఇప్పుడు వ్యవహారం కేవలం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకే పరిమితం చేయడం వెనుక పెద్ద వ్యూహం ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ తేల్చారు. ఈ మూడు బ్యారేజీల వ్యవహారంలో హరీష్ రావు పాత్రను ఎత్తిచూపే అవకాశం ఉండటంతోనే విచారణను అక్కడితో ఆపేశారని, లక్ష కోట్ల అవినీతి జరిగిన మొత్తం ప్రాజెక్టుపై సమగ్ర విచారణ చేస్తే కేసీఆర్ కుటుంబం ఇరుక్కుంటుందనే భయం రేవంత్‌లో ఉందనేది బీజేపీ ప్రధాన ఆరోపణ. హరీష్ రావును రాజకీయంగా దెబ్బతీస్తే, బీఆర్ఎస్ బలహీనపడుతుందని రేవంత్ భావిస్తున్నట్లు కనిపిస్తోంది.

### కేసుల విషయంలోనూ..

డ్రగ్స్ కేసు, ఫార్ములా–ఇ రేసింగ్ వివాదం, ఫామ్ హౌస్ కేసులు వంటి అంశాల్లో కేటీఆర్ పేరు వినిపించినా.. ప్రభుత్వం ఆ దిశగా కఠిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. కేటీఆర్, కవితల మధ్య రాజీ కుదిర్చేందుకు రేవంత్ రెడ్డి మధ్యవర్తిత్వం వహిస్తున్నారని బండి సంజయ్ చేసిన ఆరోపణ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రేవంత్ రెడ్డికి కేటీఆర్ అంటే ఒక రకమైన సాఫ్ట్ కార్నర్ ఉందని, అందుకే ఆయనను విచారణల నుంచి తప్పిస్తూ, హరీష్ రావును మాత్రం నిరంతరం టార్గెట్ చేస్తున్నారని అంటున్నారు.

### బీఆర్ఎస్‌ను బలహీనపరిచే యత్నం

రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలను అడ్డుకోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందంతో పని చేస్తున్నాయా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రేవంత్ రెడ్డి తన ప్రధాన ప్రత్యర్థిగా హరీష్ రావును ఎంచుకోవడం ద్వారా బీఆర్ఎస్ లోని అంతర్గత విభేదాలను వాడుకోవాలని చూస్తున్నారు. ఒకవేళ హరీష్ రావును అవినీతి కేసుల్లో ఇరికించగలిగితే, కేటీఆర్ నాయకత్వానికి పోటీ లేకుండా చేయవచ్చని, తద్వారా బీఆర్ఎస్ బలహీనపడి కాంగ్రెస్‌కు లాభిస్తుందని రేవంత్ లెక్కలు వేస్తున్నట్లు సమాచారం. కేటీఆర్ విషయంలో ప్రభుత్వం చూపిస్తున్న మౌనం వెనుక ఏదో మర్మం ఉందనేది మాత్రం సామాన్య ప్రజల్లో కూడా చర్చకు దారితీస్తోంది. మరి రేవంత్‌రెడ్డి వ్యూహం ఎలా ఉండనుందనేది భవిష్యత్‌లే తేలుతుంది.

# జనగణన షురూ!

(మొదటి పేజీ తరువాయి)

సెన్సస్ నిర్వహిస్తారు. రెండో దశలో జనాభా లెక్కల సేకరణ చేపడతారు. అండమాన్ నికోబార్ దీవులు, గోవా, కర్ణాటక, సిక్కిం, ఒడిశా, లక్షద్వీప్, మిజోరాం, ఢిల్లీలో సెల్ఫ్––ఎన్యూమరేషన్ ఆరంభమైంది. ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన పోర్టల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. పోర్టల్‌లో ప్రశ్నలకు సమాధానం ఇస్తే విశిష్ట గుర్తింపు సంఖ్య జనరేట్ అవుతోంది. ఎన్యూమరేటర్ ఫీల్డ్ విజిట్‌కు వచి?చనప్పుడు ఈ సంఖ్యను అందజేయాల్సి ఉంటుంది. 8 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఏప్రిల్ 16 నుంచి హౌస్ లిస్టింగ్ ప్రారంభిస్తారు. మే 15 వరకు కొనసాగుతుంది. జనగణన మొబైల్ యాప్ 16 భాషల్లో అందుబాటులో ఉంది. హౌస్ లిస్టింగ్‌లో అధికారులు ప్రతి ఇంటినీ స్వయంగా సందర్శిస్తారు. అందులో నివాసం ఉండేవారిని 33 ప్రశ్నలు అడుగుతారు. ఈసారి జన గణనతోపాటు కుల గణన కూడా నిర్వహిస్తుండడం విశేషం.

### తొలి రోజు 55,000 నివాసాల్లో..

ఎనిమిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తొలి రోజు బుధవారం దాదాపు 55,000 కుటుంబాలు స్వీయ గణన సౌకర్యాన్ని వినియోగించుకున్నాయని అధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రజలు తమకు అనుకూలమైన సమయంలోనే వివరాలను ఆన్‌లైన్‌లో సమరి?పంచవచ్చని తెలిపారు. మొబైల్ నెంబర్ ద్వారా పోర్టల్‌లోకి లాగిన్ అయ్యి వివరాలు నమోదు చేయొచ్చని సూచించారు. దేశవ్యాప్తంగా హౌస్ లిస్టింగ్‌ను ఈ ఏడాది సెపట?టంబర్ 30లోగా పూర్తిచేస్తారు.

# అస్సాంలో మూడోసారి.. మేమే!

(మొదటి పేజీ తరువాయి)

ధ్వజమెత్తారు. 2014లో బీజేపీ అధికారంలోకి రాకముందు చొరబాటుదార్ల కోసం కేంద్రంలో చట్టం తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రయతి?నంచిందని గుర్తుచేశారు. ఆ పార్టీ కుతంత్రాలను ఎన్డీయే అడ్డుకుందని వెల్లడించారు. ఇప్పుడు కూడా చొరబాటుదార్లను కాపాడుతామంటూ కాంగ్రెస్ నాయకులు బహిరంగంగానే చెబుతున్నారని విమర్శించారు. దేశ విభజన సమయంలో ముస్లిం లీగ్ చేసినట్టుగానే నేడు కాంగ్రెస్ సైతం సమాజాన్ని ముక్కలు చేయాలని చూస్తోందని ఆరోపించారు.

### భ్రష్టాచార్ కీ జనని కాంగ్రెస్

"ఓట్ల ఏకీకరణపై బీజేపీకి విశ్వాసం లేదు. మేము నమ్మే సూత్రం సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ మాత్రమే. అభివృద్ధికి, సాంస్కృతిక వారసత్వానికి ఓటు వేయాలి. అస్సాంను మరింత అభివృద్ధి చేసే బాధ్యత మాదే. రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించబోతున్నాం. ప్రజల ఆశీస్సులతో ఈ ఎన్నికల్లో నెగ్గి వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. కాంగ్రెస్ యువరాజు(రాహుల్ గాంధీ)కి వందోసారి కూడా ఓటమి తప్పదు. యువతకు మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా బీజేపీ మేనిఫెస్టో రూపొందించాం. అస్సాంలో ఎన్నో వనరులు ఉన్నప్పటికీ గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వాటిని ఉపయోగించుకోలేదు. రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిపెట్టలేదు. బీజేపీ అధికారంలోకి వచి?చన తర్వాత పరిస్థితి మారిపోయింది. ఇక్కడి వనరుతోనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి వ్యతిరేకం. అది అవినీతికి తల్లిలాంటిది(భ్రష్టాచార్ కీ జనని). అస్సాం ఆత్మగౌరవాన్ని, భద్రతను కాపాడే విషయంలో రాజీపడింది" అని మోదీ ధ్వజమెత్తారు.

### ఉమ్మడి పౌరస్మృతి అమలు చేస్తాం

"మేము మళ్లీ అధికారంలోకి వస్తే అస్సాంలో ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) అమలు చేస్తాం. ఆరో షెడ్యూల్ కింద గిరిజనులకు రక్షణలు కల్పిస్తాం. అస్సాం గుర్తింపు, గౌరవాన్ని కాపాడుతాం. రాష్ట్రంలో పదేళ్ల బీజేపీ పాలన సేవ, సుశాసన్‌కు బాటలు వేసింది. తేయాకు సాగుకు ప్రసిద్ధి పొందిన అస్సాం నేడు సెమీకండక్టర్ల తయారీ హబ్‌గా మారడం సంతోషంగా ఉంది"అని మోదీ ఉద్ఘాటించారు.

### తేయాకు తోటలో కార్మికుడిగా మోదీ

అస్సాం రాష్ట్రం దిబ్రూగఢ్ జిల్లాలో మనోహరి టీ ఎస్టేట్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. 19 మంది మహిళా కూలీలతో కలిసి కొద్దిసేపు పనిచేశారు. స్వయంగా తోటలోకి దిగి తేయాకు తెంపి, సంప్రదాయ బుట్టలోకి సేకరించారు. తేయాకు తోటలో పనిచేయడం మర్చిపోలేని అనుభవమని మోదీ పేర్కొన్నారు. తన జీవితం ఛాయ్‌తో ముడిపడి ఉందన్నారు. టీ చెట్ల నుంచి తేయాకు ఎలా తెంచాలన్నది మహిళలను చూసి నేర్చుకున్నానని తెలిపారు. మహిళలతో మాట్లాడారు. వారి పిల్లల చదువుల గురించి ఆరా తీశారు. అలాగే వంటల గురించి అడిగి తెలుసుకున్నారు. వారిలో ఒక మహిళను తన గురువుగా మోదీ అభివరి?ణంచారు. మరో మహిళ పాట పాడి వినిపించారు. తేయాకు అస్సాం ఆత్మ అంటూ మోదీ ఎక్స్‌లో పోస్టుచేశారు. ఇక్కడ సాగవుతున్న టీ ప్రపంచమంతటా సరఫరా అవుతోందని వివరించారు. టీ కార్మికుల శ్రమ, పట్టుదల అస్సాంకు గర్వకారణమని స్పష్టంచేశారు.

# నాటోకు రాం రాం



(మొదటి పేజీ తరువాయి)

యోచిస్తున్నామని వెల్లడించారు. యుద్ధం రెండు మూడు వారాల్లో ముగుస్తుందని స్పష్టం చేశారు.ఇరాన్ నుంచి త్వరగా వైదొలుగుతామని ట్రంప్ మళ్లీ పునరుద్ఘాటించారు. అవసరమైతే 'స్పాట్ హిట్స్' కోసం తిరి గి రావచ్చని కూడా అన్నారు. మరోవైపు బహ్రెయిన్‌లోని అమెజాన్ సెంటర్ లక్ష్యంగా ఇరాన్ క్షిపణి దాడి చేసింది. ఇలా ఉండ గా, ట్రంప్ వ్యాఖ్యలకు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ స్పందిస్తూ.. యుద్ధంతో మాకు సంబంధం లేదని, మమ్ములను ఈ వివాదంలోకి లాగొద్దని, మాపై, నాటోదేశాలపై తీవ్ర ఒత్తిడి ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు నాటో నుంచి అమెరికా వైదొలిగే ఆలోచనలో ఉన్నట్లు బ్రిటన్‌కు చెందిన ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ అనేక కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై అమెరికా– చేపట్టిన సైనిక చర్యకు మిత్రదేశాలు మద్దతు ఇవ్వ డం లేదని.. వాళ్లు విఫలమైనందు వల్లే ఆ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. నాటో కూటమిని కాగితపు పులిగా అభివర్ణించారు ట్రంప్, ఈ విషయం రష్యా కూ తెలుసునని అన్నారు. నాటో విశ్వసనీయతపై తనకు ఎప్పటి నుంచో చాలా సందే హాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఆ కూట మి మాటలకు తానెప్పుడూ ప్రభా వితం కాలేదని చెప్పారు. ఈ సందర్భంగా బ్రిటన్ యుద్ధనౌకల దుస్థితిపై ట్రంప్ నేరు గా విమర్శలు గుప్పించారు. 'మీకు నావికాదళమే లేదు. మీరు చాలా పాతబడిపోయారు. పై గా మీ వద్ద పనిచేయని విమాన వాహక నౌకలు ఉండేవి' అని ఎద్దేవాచేశారు. యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ రక్షణ వ్యయాన్ని పెంచాలా? అని సదరు రిపోర్టర్ ప్రశ్నించగా.. తానేమీ సలహా ఇవ్వనని, ఆయనకు ఇష్టం వచ్చింది చేసుకోవచ్చని అన్నారు. అమెరికా ఉక్రెయిన్ విషయంలో వారికి (నాటో దేశాలకు) అండగా నిలిచిందని, కా నీ ఇరాన్ విషయంలో వారు తమకు మద్దతుగా నిలవలేదని ట్రంప్ ఆరోపించారు. ఆయన అభిప్రాయానికి అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా మద్ద తు తెలిపారు. 'మనకు అవస రమైనప్పుడు సైనిక స్థావరాలను నిరాకరించే మిత్రదేశాలతో కూటమి వల్ల ప్రయోజనం ఏమిటి?' అని ప్రశ్నించారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో స్పెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాలు తమ సైనిక స్థావరాలను, గగనతలాన్ని ఉపయోగించుకోవడానికి అమెరికాకు అనుమ తి ఇవ్వని విషయం తెలిసిందే. హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు కలిసి రావాలని చేసిన విజ్ఞప్తిని నాటో పట్టించుకోలేదు. దీంతో ట్రంప్ ఆ దేశాలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేస్తున్న విషయం తెలిసిందే.

### బ్రిటిష్ జాతీయ ప్రయోజనాలకే..

ట్రంప్ వ్యాఖ్యలపై బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌ను సదరు పత్రిక ప్రశ్నించగా.. నాటోకు తమ దేశం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. నాటో కూటమిని ఇప్పటివరకూ ప్రపంచం చూసిన అత్యంత సమర్థవంతమైన ఏకైక సైనిక కూటమిగా ఆయన అభివర్ణించారు. కానీ యుద్ధంతో మాకు ఎటువంటి సంబం ధం లేదని, కొన్ని రోజులుగా తనపై, నాటో దేశాలపై ఎంతో ఒత్తిడి మాత్రం ఉందన్నా రు. తాను తీసుకునే ఏ నిర్ణయమైనా బ్రిటిష్ జాతీయ ప్రయోజనాల కోసమేనని స్టార్మర్ స్పష్టం చేశారు. బయటి ఒత్తిళ్లకు తలొగ్గే ప్రస్తకే లేదని వెల్లడించారు. 'ఇది మా యుద్ధం కాదని, దీంట్లోకి మమ్మల్ని లాగొద్దని, మీరు ఎంత ఒత్తిడి చేసినా ఫలితం ఉండదని ట్రంప్‌నకు స్పష్టం చేశారు. ఇటీవల ఇజ్రాయెల్––అమెరికా దాడుల అనంత రం, ఇరాన్ కీలకమైన హర్మూజ్ జలసంధిని దిగ్బంధించింది. ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైన ఈ మార్గం మూతపడటంతో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు ఆకాశాన్నంటాయి. ఈ ప్రభావం బ్రిటన్‌లోని సామాన్యుల జీవన వ్యయంపై కూడా పడుతోందని స్టార్మర్ అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, 'నాపై ఎంత ఒత్తిడి వచ్చినా, ఎలాంటి గొడవ జరిగినా నేను కేవలం బ్రిటి ష్ జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొనే నిర్ణయాలు తీసుకుంటాను. అందుకే ఇది మా యుద్ధం కాదని స్పష్టం చేస్తున్నా' అని స్పష్టంచేశారు. అయితే, బ్రిటన్ పూర్తిగా ప్రేక్షకపాత్ర పోషించబోదని కూడా ఆయన సంకేతాలిచ్చారు. హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరిపించేందుకు దౌత్యపరమైన చర్య లు చేపడతామని తెలిపారు. ఇందులో భాగంగా విదేశాంగ మంత్రి యెవెట్ కూపర్ నేతృత్వంలో ఒక అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తామని ప్రకటించారు.

### హామీ ఇస్తే ఆపేస్తాం: ఇరాన్

ఇజ్రాయెల్––అమెరికాతో జరుగుతున్న యుద్ధం ముగింపునకు తాము సిద్ధంగా ఉ న్నామని, అయితే తమకు కొన్ని బలమైన హామీలు కావాలని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పేర్కొన్నారు. తాజాగా యూరో పియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో ఆయన ఫోన్లో మాట్లాడారు. యుద్ధం ముగింపు గురించి పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారని ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కావనే హామీ ఇస్తే, యుద్ధం ముగిం చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆంటోనియో కోస్టాతో పెజెష్కియాన్ అన్నారని పేర్కొంది.

### ఇరాన్ నుంచి బయటకు వచ్చేస్తాం: ట్రంప్

ఇరాన్ యుద్ధం ఎప్పుడు ముగిసినట్లుగా అమెరికా భావిస్తుందనే ప్రశ్నకు రాయిటర్స్‌తో ట్రంప్ సమాధానమిస్తూ, 'నేను మీకు కచ్చితంగా చెప్పలేను.. మేము చాలా త్వరగా బయటకు వచ్చేస్తాం'అని అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం మాట్లాడుతూ, అమెరికా 'చాలా త్వరగా ఇరాన్ నుంచి బయటకు వస్తుందని అవసరమైతే 'స్పాట్ హిట్స్' కోసం తిరిగి రావచ్చని అన్నారు. నాటో నుంచి అమెరికాను ఉపసంహరించుకునే ప్రయత్నాన్ని తాను 'కచ్చితంగా' పరిశీలిస్తున్నానని కూడా ఆయన మళ్లీ స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో అమెరికా తీసుకున్న చర్యల వల్ల ఇరాన్‌కు అణ్వాయుధం ఉండదని ట్రంప్ స్పష్టం చేశారు. 'వారికి అణ్వాయుధం ఉండదు, ఎందుకంటే ప్రస్తుతం వారికి ఆ సామర్థ్యం లేదు. ఆ తర్వాత నేను వెళ్లిపోతాను, అందరినీ నాతో పాటు తీసుకెళ్తాను. అవసరమైతే, అక్కడక్కడా దాడులు చేయడానికి తిరిగి వస్తాం' అని ట్రంప్ వెల్లడించారు. యుద్ధ పరిస్థితిపై అమెరికన్లను ఉద్దేశించి ఆయన ప్రసంగించడానికి కొన్ని గంటల ముందు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు, ట్రంప్ మాట్లాడుతూ, తన పూర్వ అధ్యక్షుల కంటే 'చాలా తక్కువ తీవ్రవాద భావాలున్న' 'చాలా తెలివైన' ఇరాన్ అధ్యక్షుడు మొజ్తాబా పెజెష్కియాన్ కాల్పుల విరమణ కోరుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. హోర్ముజ్ జలసంధి 'తెరిచి, స్వేచ్ఛగా, స్పష్టంగా' ఉన్నప్పుడే కాల్పుల విరమణ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



## విద్యారంగ అభివృద్ధి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 1**

ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధి, మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల అభివృద్ధి పనులు, తరగతి గదులు, మూత్రశాలలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు.



## బెల్లంపల్లి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 1**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు, ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఇతరులు పాల్గొన్నారు.



## బట్వాన్ పల్లి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పం మంచిరాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 1**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం లోని బట్వాన్ పల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 15 రోజుల కార్యచరణలో భాగంగా వైద్య శిబిరం నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. శిబిరానికి వచ్చే ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను ఉచితంగా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సేవలు అభినందనీయం

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ చైర్‌పర్సన్ జ్యోతి లక్ష్మణ్

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 1**

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడవాల జ్యోతి లక్ష్మణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం వృద్ధుల సంరక్షణకు చట్టబద్ధమైన భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారీతనం, పర్యవేక్షణ చట్టం--2026' బిల్లును రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం సంక్షేమ దిశలో కీలక ముందడుగని ఆమె పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రవేశపెట్టిన ఈ బిల్లు వయోవృద్ధులకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. మంత్రి గారు ప్రజా సంక్షేమంపై స్పష్టమైన దృష్టితో, వేగవంతమైన నిర్ణయాలతో పనిచేస్తున్నారని, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. వయోవృద్ధుల సమస్యలను పరిష్కరించే దిశగా తీసుకున్న ఈ చట్టపరమైన నిర్ణయం ఆయన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొంటూ, మంత్రి గారు ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు పొందాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ ప్రజాసేవలో మరిన్ని మైలురాళ్లు సాధించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల జీవితాలు రోడ్డు పాలు

- జిల్లా జెడ్పి తొలి చైర్మన్ దావ వసంత సురేష్
- మంత్రులు ఎమ్మెల్యేలకు ఆటల పోటీల
- రైతులను రాజు చేసిన ఘనత కెసిఆర్ ది అయితే... రైతులను ద్రోహం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది

**(గుండేటి రాజు, ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 1**



ఈ రోజు కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండల కేంద్రంలో మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంపై జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశానుసారం రైతులు మరియు బిఆర్ఎస్ నాయకులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ

- ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులను రోడ్డుపై తీసుకు వచ్చిన దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల జీవితాలు రోడ్డుపాలు చేశాడు అని అన్నారు.
- మొక్కజొన్న పంట చేతికొచ్చి నెలలు పూర్తి అయిందని ఇంకా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ఈ కాంగ్రెస్ పాలన అసమర్థతకు అద్దం పడుతుందని అన్నారు.
- అకాల వర్షాలు, ఈదురు గాలులతో సగం వరకు పంట నష్టపోయిందని మిగతా సగం పంట చేతికొచ్చేసరికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక మరియు మద్దతు ధర లేక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతుందని అన్నారు.
- రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు ప్రకృతి కూడా కన్నెర్ర చేసిందని అన్నారు.
- సమస్యలకు పరిష్కారంగా ఉండాల్సిన అసెంబ్లీని వాయిదా వేసి మంత్రులు ఎమ్మెల్యేలు కలిసి ఆటలు పోటీలు ఆడుతు, ప్రజలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు.
- రైతుల ఒకపక్క కన్నీళ్లు పెట్టుకుంటే అసెంబ్లీలో చర్చ లేకుండా ఆటల పోటీలతో కాలయాపన చేస్తున్నారని అన్నారు.
- మెస్సీ ని తీసుకొచ్చి నీ కోసం నీ మనవడి సంతోషం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేశావు కానీ రైతుల మొక్కలు కొనుగోలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.
- బి ఆర్ ఎస్ హయంలో రైతు ఎక్కడ కోరుకుంటే అక్కడ కొనుగోలు కేంద్రాలకు అనుమతి ఇచ్చి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లించిన ఘనత కేసిఆర్ కు చెందుతుందని అన్నారు.
- టిఆర్ఎస్ హయాంలో రైతును రాజు చేసిన ఘనత కేసిఆర్దని రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.
- రేవంత్ రెడ్డికి కేసీఆర్ ను తిట్టడం తప్ప వేరే పనేం లేదని రెండున్నర సంవత్సరాలు కాలయాపన చేశారని అన్నారు
- మీ మేనిఫెస్టో ప్రకారం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎందుకు ఇవ్వడం లేదు చివరి గింజ వరకు కొని ప్రతి గింజకు బోనస్ ఇస్తా అన్నావ్ ఎందుకు ఇవ్వడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వనీ ప్రశ్నించారు...
- ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో పంట నష్టం పై గానీ కొనుగోలు కేంద్రాలపై ఒక సమీక్ష సమావేశం ఎందుకు నిర్వహించలేదు..
- ఈ ప్రభుత్వంలో ఏం సాధించారని ఆటలు పోటీలు నిర్వహిస్తున్నారని అసెంబ్లీలో రైతులపై మరియు పంట కొనుగోలులపై ఏం చర్చ జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాస్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి మల్లాపూర్ సర్పంచ్ చిక్యాల లక్ష్మణ్ మాజీ ఎ ఎం సి వైస్ చైర్మన్ ముద్దం శరత్ బి ఆర్ ఎస్ నాయకులు ఆదిరెడ్డి దేవ మల్లయ్య సర్పంచ్ లు మాజీ ప్రజా ప్రతినిధులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హిందూ సమాజాన్ని ఏకం చేసే బృహత్తర ప్రయత్నమే" హిందూ సమ్మేళనం"

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 1**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్దిఉత్సవాల్లో భాగంగా హిందూ సమాజాన్ని ఏకం చేసే బృహత్తర ప్రయత్నం జరుగుతుందని, ఆ దిశలో దేశవ్యాప్తంగా " హిందూ సమ్మేళనం" కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ జీ తెలిపారు. కరీంనగర్ లోని బృందావన్ గార్డెన్ లో హిందూ సమ్మేళనాల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా అనేక ప్రోగ్రాంలు విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా విజయదశమి ఉత్సవం, పంచ పరివర్తన్ తో ప్రతి కుటుంబాన్ని కలిసే మహత్తర కార్యక్రమం సక్సెస్ ఫుల్ గా పూర్తయిందన్నారు. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా హిందూ సమ్మేళన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడానికి స్వయం సేవకులు తగిన కృషి చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలు, బస్తీలు, గ్రామీణ ప్రాంతాలను కలుపుకొని హిందూ సమ్మేళనాలను నిర్వహించాలన్నారు. ప్రధానంగా , హిందూ సమ్మేళన నిర్వహణ కోసం ఖండ, ఉపఖండ వారీగా సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. సమాజంలోని వివిధ వర్గాలను ఏక తాటిపై తీసుకువచ్చి, హిందువుల ఐక్యతను చాటి చెప్పే దిశలో హిందూ సమ్మేళనాలు ఉంటాయన్నారు. ఈ సమ్మేళనాల్లో సాధారణంగా మేధావులు, సామాజిక నాయకులు, స్వామీజీల ప్రసంగాలు , సాంస్కృతిక కార్యక్రమాలు ఉండే విధంగా చూడాలని, హిందూ సమ్మేళనాలను విజయవంతం చేయడానికి తగిన కార్యాచరణతో ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ ,జిల్లా సంఘచాలకులు దుర్శెట్టి నిరంజనాచారి , జిల్లా సహ సంఘచాలకులు ఎలగందుల సత్యనారాయణ , నగర సంఘచాలకులు హనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి , పలువురు స్వయం సేవకులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 1**



మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ మాట్లాడుతూ గ్రామంలో తడి చెత్త పొడి చెత్త పరిశీలిస్తున్నట్టు తెలియజేశారు గ్రామ కార్యదర్శి తో కలిసి గ్రామంలో పరిశుభ్రంగా విధులను ఉంచుకోవాలని చెప్పారు అదేవిధంగా పరిశుభ్రంగా లేకపోతే మనకు అనారోగ్యాల పాలై టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## సిద్దిపేట మున్సిపాలిటీలో పన్ను వసూళ్ల జోరు

**సిద్దిపేట ఏప్రిల్ 01 (ప్రజాతీర్పు)**

సిద్దిపేట మున్సిపాలిటీలో ఈ సంవత్సరం చివరి రోజు రూ. 35.02 లక్షలు వసూలు చేయడం జరిగినది. 2025-26 సంవత్సరానికి డిమాండ్ 1877.80 లక్షల కు గాను రూ. 1615.24 లక్షలు పన్నులు వసూలు చేయడం జరిగినది. 2025-26 సంవత్సరానికి పన్నుల వసూలు శాతం సుమారు 86.00 కాగా గత సంవత్సరం 84.25% మాత్రమే. గతముతో పోలిస్తే 1.75% శాతం అధికముగా ఈ సంవత్సరం ఇంటి పన్ను వసూలు చేయడం జరిగినది. గత సంవత్సరం కన్న ఈ సంవత్సరం అధికముగా పన్ను వసూలు చేయడం జరిగింది. గత సంవత్సరం పన్ను వసూలు రూ. 1414.54 లక్షలు కాగా ఈ సంవత్సరం రూ. 1615.54 లక్షలు వసూలు చేయడం జరిగినది. గత సంవత్సరంతో పోలిస్తే సుమారు రూ. 2.00 కోట్లు అధికముగా వసూలు చేయడం జరిగినది. కొత్తగా ఈ సంవత్సరం 995 ఇళ్లను ఆన్ లైన్ లో నమోదు చేసి ఇంటి నెంబర్లు కేటాయించడం జరిగినది. 15 వ ఫైనాన్స్ గ్రాంట్స్ విడుదల కావడానికి నిర్ణయించిన టార్గెట్ కంటే అధికంగా వసూలు చేసి 15 వ ఫైనాన్స్ గ్రాంట్స్ పొందడానికి అర్హత పొందనైనది. రాష్ట్ర స్థాయిలో ఇంటి పన్ను వసూలు చేసిన మొదటి పది స్థానాలలో సిద్దిపేట మున్సిపాలిటీ కూడా అర్హత సాధించింది. కొత్త గా ఈ సంవత్సరం రూ. 144.10 లక్షల ఆదాయం సమకూరింది. ఇట్టి పన్ను వసూలులో కమీషనర్ సారధ్యములో రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వార్డు ఆఫీసర్స్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్స్ అందరూ కూడా పన్ను వసూలు లక్ష్యములో మమేకమై అందరు కృషితో సిద్దిపేట మున్సిపాలిటీని రాష్ట్ర స్థాయిలో కలెక్షన్ పరంగా సిద్దిపేట కూడా మొదటి పది

**స్థానాల అర్హత సాధించనైనది.**
**మొత్తం అసెస్మెంట్స్ సంఖ్య :- 37181**
**డిమాండ్:- 1877.80 లక్షలు**
**కల్షన్ :- 1615.24 లక్షలు**
**పర్సంటేజీ ఆఫ్ కలెక్షన్ సుమారు 86%**

పన్ను వసూలలో సిద్దిపేట పురపాలక సంఘానికి సహకరించిన పాలక వర్గానికి మరియు పట్టణ ప్రజలకు సైతం కమిషనర్ అశ్రిత్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# తల్లి దండ్రులు అంటే భయం భక్తి ఉండటానికి చట్టం

- ఫిర్యాదు చేసిన 60 రోజుల్లో సమస్య పరిష్కారం
- రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 1**



అనేక కష్టనష్టాలకు ఓర్చి పిల్లలను ప్రయోజకులను చేస్తే వృద్ధాప్యంలో తల్లి దండ్రుల పోషణ మరచిపోవడంతో వారు ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారి కోసం ప్రభుత్వం తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల సంరక్షణ మరియు పర్యవేక్షణ చట్టం 2026 తీసుకువచ్చామని రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల తల్లిదండ్రుల సంరక్షణ - పర్యవేక్షణ చట్టంపై జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్స్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ తల్లిదండ్రులు పోషణ పరిరక్షణ పట్టించుకోని కొడుకులకు భయం భక్తి ఉండటానికి కొత్త చట్టం తీసుకు వచ్చామని మంత్రి లక్ష్మణ్ తెలిపారు. బాధిత తల్లి దండ్రులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసే 60 రోజుల్లో విచారణ జరిపి న్యాయం చేస్తారని మంత్రి తెలిపారు. కొత్త చట్టం ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు సైతం చట్టం వర్తిస్తుందని మంత్రి తెలిపారు. అసెంబ్లీలో, మండలిలో బిల్లు ప్రవేశ పెట్టడానికి అవకాశం రావడం సంతోషంగా భావిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి అనేక రకాలుగా ఆలోచన చేసి కొత్త చట్టం తీసుకు వచ్చారని మంత్రి తెలిపారు. చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మంత్రి అన్నారు. కొత్త చట్టాన్ని అమలు చేయడానికి పోలీసుల సహకారం తీసుకోవాలని మంత్రి సూచించారు. చట్టం అమలుపై రాష్ట్ర డీజీపీతో పాటు జిల్లా పోలీసు అధికారులకు తాను లేఖ రాస్తానని మంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడ లేని చట్టం..

### వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజా

రాష్ట్రంలో తీసుకు వచ్చిన తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ - జవాబుదారీతనం మరియు పర్యవేక్షణ చట్టం 2026 దేశంలో ఎక్కడ లేని చట్టం అని రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజా అన్నారు. అస్సాం రాష్ట్రంలో ఉన్న చట్టం కంటే అనే పదునైన చట్టమని శైలజా అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రిజిస్టర్ అయిన ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు సైతం చట్టం వర్తిస్తుందని శైలజా తెలిపారు.

# నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

**మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 1**



సారంగాపూర్ మండలం అర్పపల్లి , పెంబట్ల గ్రామంలో అకాల వర్షంతో నెలకొరిగిన మొక్కజొన్న మరియు నువ్వుల పంటలను లక్ష్మీదేవిపల్లెలో రవి నాయక్ గారి బీరకాయ తోటను రైతులతో కలిసి పరిశీలించారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడిన జీవన్ రెడ్డి గారు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతు మన జిల్లాలో మొక్కజొన్న పంట అధికంగా ఉంది అకాల వర్షంతో జగిత్యాల నియోజకవర్గంతో పాటు మీ దగ్గర నెరేళ్ల గ్రామంలో అధికంగా రైతులు నష్ట పోయారు మీరు మీ జన్మదిన కానుకగా రైతులు ఎవరు అధైర్యాపడొద్దు అని ప్రకటన చేసి కలెక్టర్ గారితో నివేదిక తెప్పించుకొని ప్రభుత్వ పరంగా ప్రకటన చేయాలని కోరారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాలతోని ఈదురు గాలులు పంట పూర్తిగా నేలకొరిగిపోవడంతో రైతు పరిస్థితి దీనంగా మారడం దురదృష్టకరం మొక్కజొన్న పంట కానీ నువ్వులు కూరగాయల పంటలు కానీ మామిడి తోట కూడా మొత్తం రాలిపోయింది. పంటల బీమా పథకం అమలు చేయబడి ఉన్నా కానీ కొంత రైతుకు ఊరట కలుగుతుండే పంటల బీమా పథకం గురించి ఎప్పుడు చెప్తూ ఉంటాం. పంటల బీమా పథకం అమలు ఉండి ఉంటే మనకు కనీసం ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా నైనా పరిహారం అందుతుండే పంటల బీమా పథకం అమలు లేదు ప్రభుత్వ పరంగా ఏ విధమైన సహాయం అందిస్తలేదు. రాష్ట్ర ప్రభుత్వం రైతును ఆదుకోగలిగినపుడు మాత్రమే గ్రామీణ ప్రాంతం రైతాంగం పై ఆధారపడి ఉన్న రైతు కూలీలకు ఉపాధి కలిగించిన వాళ్ళం అవుతాం. పంటల పెట్టుబడి రైతు భరోసా రైతుకు కల్పింపచేయటంలో ప్రభుత్వం సరైన సమయంలో స్పందన లేకపోవడం ఎకరాకు 6000 రూపాయలు ఇస్తామని అమలు చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు గమనిస్తున్నాం రైతు ప్రత్యేక 20,000 నుండి 30,000 వేల పెట్టుబడి పెట్టారు

### మొక్కజొన్న ఎకరా 40 క్వింటాళ్లు వచ్చే అవకాశం ఉంది

పంటల మద్దతు ధరకు సంబంధించి మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలని గత రెండు వారాలు నుండి రైతాంగం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కానీ ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొనడం కానీ ఇంతవరకు మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయలేదు

మార్కెట్లో మొక్కజొన్న క్వింటాల్కు 1800 1900 ఎక్కువ రావడం లేదు ప్రతి క్వింటాల్కు 500 రూపాయలు రైతు నష్టపోయే పరిస్థితి మనం గమనిస్తున్నాం

### ఎకరా 1500 రూపాయలు రైతు నష్టపోతున్నారు

ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు ప్రతి సంవత్సరం చేస్తున్నాం క్యాలెండర్ కు అనుగుణంగా మొక్కజొన్న పంట చేతుకస్తదో ఆరంభం నుండే కొనుగోలు కేంద్రాలు సేకరణ ఆరంభిస్తే రైతుకు రక్షణ లభిస్తుంది లేదంటే దళారులకు లాభం అవుతుంది

### ప్రకృతి వైపరీత్యాల ద్వారా జరిగిన పంట నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

ఇంతవరకు ప్రభుత్వం ఎక్కడ సర్వేలు చేసినట్టు కూడా కనబడడం లేదు గౌరవ జిల్లా కలెక్టర్ గారు జరిగిన నష్టపరిహారాన్ని అంచనా వేసి నివేదించి కనీసం ఎకరా 20,000 అయినా పరిహారం కల్పిస్తేనే కానీ రైతుకు ఊరట లభించదు పంటల మద్దతు ధర కల్పింప చేయడం ప్రభుత్వం బాధ్యత కాబట్టి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు జగిత్యాల జిల్లాలో మొక్కజొన్న పంట అధికంగా ఉన్నది గ్రామసభలలో ప్రధానంగా రైతాంగ సమస్యలు నష్టపోయిన పంట అంచనా సేకరణ చేయండి ప్రభుత్వానికి నివేదిక చేయండి రైతును ఆదుకునే ప్రయత్నం చేయడం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఆరంభజేస్తే రైతులకు ఆత్మస్థైర్యం కలుగుతుంది శాసనసభ సమావేశాలలో ముఖ్యమంత్రి ప్రకటన చేస్తే ఆరంభిస్తారు అని భావించం రైతు భరోసా కి సంబంధించి వాస్తవంగా డిసెంబర్ జనవరిలో పెట్టుబడి అందింపజేయాలి ఏప్రిల్ కు వచ్చిన ఎకర 6000 అంటున్నారు కానీ పంట చేతికి వచ్చే సమయానికి పెట్టుబడి సహాయం అందడం లేదు రైతు పెట్టుబడి సహాయం కోల్పోతున్నారు వస్తద రాదా తెలుస్తలేదు రైతు భరోసా ఆంక్షలు లేకుండా అందించాలి ఇప్పటికే 2 పంటలు పొయాయి రైతు భరోసా ఈ రబ్బీకి ఇస్తున్నార రాబోయే ఖరీఫ్ కు ఇస్తున్నార అని అనుమానం వస్తుంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఇందిరమ్మ కుటుంబ ప్రయోజనం పథకం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసే విధంగా కార్యక్రమాన్ని అమలు చేస్తాం ఇది కుటుంబ యజమానికి మాత్రమే ఇస్తాం అని అన్నారు ప్రస్తుతం అమల్లో ఉన్న రైతు బీమా పట్టా పాస్ బుక్ ఉన్న అందరికీ వర్తిస్తుంది ఒక వేల కుటుంబంలో ఇద్దరికి పట్టాదారు పాస్ బుక్ ఉంటే ఇద్దరికి వచ్చింది ఇప్పుడు కుటుంబ యజమాని అంటే మరొకరి పరిస్థితి ఏంటి అని అనుమానం నెలకొంది పట్టాదార్ పాస్ బుక్ కలిగిన ఉన్న రైతాంగం అందరికీ గతంలో లాగా రైతు బీమా అందింప చేయడం జరిగిందో వీళ్లను కొనసాగిస్తూ అదనంగా పట్టాదార్ పాస్ బుక్ లేనటువంటి రైతు కులీలకు ఇతర భూమి లేని రైతులు కలిగి ఉన్నారు వారికి ఈ ప్రయోజనం కల్పించండి ఇదంతా సమగ్ర ఇందిరమ్మ ప్రయోజన పథకం అని ముఖ్యమంత్రి పేర్కొనడం గమనించాను సమగ్ర అనే వరకు మిగితా వారు ఉండర అని అనుమానం వస్తుంది దాని పైన క్లారిటీ ఇవ్వాలి పట్టాదారు పాస్ బుక్ ఉన్న వారికి రైతు భరోసా అమలు చేస్తూ ఇందిరమ్మ ప్రయోజన పథకం అమలు చేయాలి ప్రభుత్వం ఈ పంట నష్టం అంచనా వేసి ఎకరా కనీసం 20,000 వేల రూపాయలు నష్టపరిహారం అందింపజేయాలి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు కూడా ఆరంభింప చేసి తక్షణమే మార్కుఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి వరి పంట కూడా చేతికి వచ్చే అవకాశం ఉన్నది ధాన్యం సేకరణ కేంద్రాలు కూడా గతంలో ఏ విధంగా కొనుగోలు సెంటర్స్ నిర్వహింప చేయడం జరిగిందో అలాగే ఆరంభింప చేసేలా చర్యలు చేపట్టాలి



## బెల్లంపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

- సమయపాలన పాటించని 11 మందికి షోకాస్ నోటీసులు
- అధికారులను ఆదేశించిన కలెక్టర్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 1**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ తో కలిసి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రక్రియ వేగవంతం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. కార్యాలయ హాజరు పట్టిక పరిశీలించి సమయపాలన పాటించని 11 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అవినీతికి పాల్పడితే సహించేది లేదు..

**మున్సిపల్ కమిషనర్ అయాజ్, చైర్మెన్ ప్రశాంత్ కుమార్**

**జమ్మికుంట ఏప్రిల్ 01 (ప్రజాతీర్పు)**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అర్పిలు అవినీతికి పాల్పడితే సహించేది లేదని మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అర్పిలతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోర్ డోర్ చెత్త సేకరణ, మున్సిపల్ అభివృద్ధిలో అర్పిల పాత్ర చాలా కీలకమైనదన్నారు. అర్పిలు సంఘాలకు బ్యాంక్ నుండి లోన్ ఇప్పించడం బాధ్యత అని వారు అన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. సంఘ సభ్యులు లోన్ ఇచ్చే ముందు డబ్బులు అడుగుతున్నారని మా దృష్టికి కానీ, ఏసీబీ అధికారులకు గానీ సమాచారం నేరుగా ఇవ్వవచ్చు అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా ఇంచార్జి టి.ఏం.సి మల్లీశ్వరి, సి.ఎల్.అర్పిలు, అర్పిలు, సమాఖ్య ఓబీలు పలువురు పాల్గొన్నారు.



## శిశు మందిర్ లోఘనంగా చైత్ర పౌర్ణమి యజ్ఞం

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 1**

స్థానిక సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో చైత్ర సందర్భంగా బుధవారం పౌర్ణమి యజ్ఞం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి కోల అన్నా రెడ్డ ఎలగందుల శ్రీనివాస్ పులల శ్యామ్ యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు. పౌర్ణమి హిందు సంప్రదాయంలో చాలా పవిత్రమైనదని, పౌర్ణమి రోజున ఆధ్యాత్మిక సాధనలు, పూజలు చేయడం వల్ల గొప్ప ఫలితాలు ఉంటాయని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్మూరి కరుణాకర్ రావు గట్టు శ్రీనివాస్ కొత్తూరి ముకుందశీ గట్టు రాంప్రసాద్ నడిపెల్లి దీన్ దయాల్ రావు అప్పిడి వకుళ దేవి ఎలగందుల సత్యనారాయణ మేచినేని దేవేందర్ రావు రాపర్తి శ్రీనివాస్ తాటి రాజేశ్వర్ రావు, తణుకు మహేష్ ఆచార్యులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## పార్లమెంట్‌లో తెలంగాణ హక్కులపై గట్టిగా స్వరం వినిపించిన పెద్దపల్లి ఎంపీ

**(వి,వెంకటేష్,ప్రజా తీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 1**

పార్లమెంట్‌లో మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తెలంగాణ హక్కులు, నీళ్లు, నిధులు, నియామకాల అంశాలపై విస్తృతంగా ప్రస్తావించారు. 1969 తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుచేస్తూ, అప్పటి పోరాట స్ఫూర్తి ఇప్పటికీ అవసరమేనని అన్నారు. ఆ సమయంలో కాకా వెంకట స్వామి సహా అనేక మంది నాయకులు తెలంగాణ కోసం చేసిన త్యాగాలను స్మరించారు. నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందనే కారణంతోనే ఉద్యమం జరిగింది. కానీ ఈ రోజు వరకు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు కాలేదు అని ఆయన పేర్కొన్నారు. నీటి అంశంలో ముఖ్యంగా కృష్ణా నది మరియు గోదావరి నది నీటి నిర్వహణపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపాదిత బంకచర్ల ప్రాజెక్టు అమల్లోకి వస్తే, తెలంగాణకు హక్కుగా రావాల్సిన సుమారు 200 టీఎంసీల నీరు మళ్లించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీని ప్రభావంతో ఉత్తర తెలంగాణ, ముఖ్యంగా పెద్దపల్లి ప్రాంతం ఎండబారే పరిస్థితి తలెత్తుతుందని రికార్డులో ఉంచాలని కోరారు. కేంద్ర నిధుల కేటాయింపులో అసమానత ఉందని విమర్శిస్తూ, తెలంగాణను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రైల్వే ప్రాజెక్టుల కేటాయింపులో కూడా నిధుల పంపిణీ సమానంగా జరగడం లేదని పేర్కొన్నారు. విమానాశ్రయాల విషయంలో కూడా తీవ్ర అసమానత ఉందని ఆయన ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉండగా, తెలంగాణలో మాత్రం పరిమిత సదుపాయాలే ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా పెద్దపల్లి ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు డిమాండ్ చేసినప్పటికీ పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాల్లో వెనుకజల సమస్యలు తీవ్రమవుతున్నాయని, దాదాపు రెండు లక్షల మంది ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల విషయంలో పరిశ్రమల మార్గం, అర్ధవాహక తయారీ కేంద్రం వంటి ప్రాజెక్టులు తెలంగాణకు రావాల్సి ఉండగా ఇతర ప్రాంతాలకు,మళ్లుతున్నాయని అన్నారు. రైతులు, ప్రజలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి అని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పార్లమెంట్‌లో స్పష్టం చేశారు.




## రబీ (యాసంగి) 2025-26 ప్యాడీ కొనుగోళ్లకు సమగ్ర ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

**సిద్దిపేట , ఏప్రిల్ 01 (ప్రజాతీర్పు)**

బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వరిధాన్యం సేకరణ, మద్దతు ధర అమలు అంశాలపై డీఆర్డీఓ, సహకార శాఖ, మెప్మా తదితర శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈసారి జిల్లాలో ధాన్యం దిగుబడి గణనీయంగా పెరిగిన నేపథ్యంలో, అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కేంద్రాల్లో రైతులకు అవసరమైన మంచినీటి సదుపాయం, టెంట్లు, బ్యానర్లు, ప్యాడీ క్లీనర్లు, రిజిస్టర్లు, టార్పాలిన్లు ఏర్పాటు చేయడంతో పాటు, కేంద్రం బార్డర్ వరకు స్పష్టంగా కనిపించేలా లైటింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి నష్టపోకుండా ఎత్తైన ప్రదేశాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేలా చూడాలని, రైతులు పండించిన పంటను కల్లాల్లో బాగా ఆరబెట్టిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేల రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా, రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా రైతులకు తెలియజేయాలని సూచించారు. ధాన్యాన్ని బాగా తూర్పారబెట్టిన తరువాత మాత్రమే కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించేలా చూడాలని, రైతులతో పూర్తి బాధ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కన్సెంట్ తీసుకోవాలని తెలిపారు. ఈ నెలలో ధాన్యం దిగుబడి అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో మాయిశ్చర్ మీటర్లు, గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రతిరోజూ ఉదయం ధాన్యాన్ని లారీల్లో లోడ్ చేసి మధ్యాహ్నం కల్లా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల సామర్థ్యాన్ని బట్టి కేటాయించిన ధాన్యం దిగుమతి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, స్టోరేజ్ సామర్థ్యాన్ని ముందుగానే సమీక్షించుకోవాలని, అవసరమైతే అదనపు నిల్వ స్థలాన్ని సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎక్కడైనా లోపాలు తలెత్తితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాలను ధృవీకరించడంలో నిర్లక్ష్యం వహిస్తే వ్యవసాయ శాఖ అధికారులపై కూడా తీవ్ర చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై అధికారి తనూజ, డియం సివిల్ సప్లై అధికారి గోపీకృష్ణ, ఎల్డియం హరిబాబు, మార్కెటింగ్ అధికారి నాగరాజు, అడిషనల్ డిఆర్డిఏ సుధీర్ బాబు, మెప్మా పిడి హన్మంత్ రెడ్డి మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**నిర్మల్, ఏప్రిల్ 1 (ప్రజాతీర్పు)**



ఈనెల నాలుగున శనివారం ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన, ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికైన కౌన్సిలర్లకు పార్టీల వారిగా సీటింగ్ ఏర్పాటు చేసి, త్రాగునీరు అందించాలని పేర్కొన్నారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని వివరించారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి, తొలిసారి ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చినందున అదనపు కలెక్టర్ ను, మున్సిపల్ కమిషనర్, తదితర అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో సీపీవో జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను అభినందించిన

**పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు**

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 1**



జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకమైన సంగనభట్ల దినేష్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి...



## హనుమాన్ ధీక్ష స్వాముల సందడి ప్రారంభం

**కూకట్పల్లి, ఏప్రిల్ 01 (ప్రజాతీర్పు)**

కూకట్ పల్లి జోన్ ఆల్విన్ కాలనీ సర్కిల్ పాపిరెడ్డి నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో హనుమాన్ దీక్ష స్వాముల సందడి మొదలైంది. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో స్వాములు మండల దీక్షలు చేపట్టారు. శంకర్ గురు స్వామి ఆధ్వర్యంలో అన్న వితరణ.. శంకర్ గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం హనుమాన్ మాల దీక్ష స్వాముల కోసం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వాములు పెద్ద ఎత్తున హాజరై శ్రీరామ హనుమాన్ భక్తి పాటలతో భజన చేసిన అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించారు.



## రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించిన మహిళా సంఘాలు

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 1 (ప్రజాతీర్పు)**

జిల్లా మహిళా సంఘాలకు ఇటీవలి రాష్ట్ర స్థాయి అవార్డులు లభించినందుకు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ను ఆ శాఖ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులను, సిబ్బందిని శాలువాలతో సన్మానించి, అభినందించారు. అధికారులు, సిబ్బంది చేసిన కృషి గొప్పదని హర్షం వ్యక్తం చేశారు. మున్ముందు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడపాలని అన్నారు. అవార్డులు సాధించేలా ప్రోత్సహించినందుకు కలెక్టర్ కు అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఆధునిక యంత్రాలతో వ్యవసాయ పనులు సులువు

**నిర్మల్, ఏప్రిల్ 1 (ప్రజాతీర్పు)**

వ్యవసాయ పనుల్లో ఆధునిక యంత్రాల వాడకం వల్ల వ్యవసాయ పనులు సులభతరం అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో, సారంగాపూర్ మండలం కౌట్ల (బి) రైతు సంఘానికి 3 లక్షల 85 వేల సబ్సిడీతో మంజూరైన డ్రోన్, పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ పనుల్లో ఆధునిక వ్యవసాయ పనిముట్లు భాగస్వామ్యం చేయడం వల్ల రైతులు ఎంతో లాభం పొందుతారని, పనులు అన్ని తక్కువ కాలంలో, తక్కువ శ్రమతో పూర్తవుతాయని పేర్కొన్నారు. దీనివల్ల రైతుకు సమయం, డబ్బు ఆదా అవుతాయని అన్నారు. మరింతమంది రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు అంగన్వాడీ కేంద్రంలో ఘన సన్మానం

**సూర్యాపేట ఏప్రిల్ 01 (ప్రజాతీర్పు)**

హుజూర్ నగర్ మూడో వార్డ్ మరియు నాలుగో వార్డ్ కు సంబంధించిన అంగన్వాడి కేంద్రం -12 లో నూతనంగా ఎన్నికైన మూడో వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ మరియు దొంతిరెడ్డి రెడ్డి పద్మా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం బాలామృతం ప్యాకెట్లకు ఎప్పటికప్పుడు ఎక్స్పైరి డేట్ చెక్ చేసుకోవాలని, పిల్లలకు పెట్టే ఆహారం నాణ్యతమైన ఆహారం,గుడ్లు పెట్టాలని,గర్భిణీలకు విషయంలో ఎప్పటికప్పుడు ఆశ వర్కర్ల సాహకరం తో ఇంజక్షన్లు,విటమిన్ టాబ్లెట్స్ లు బలమైన ఆహారం అందివ్వాలని,త్వరలోనే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి అంగన్వాడి కేంద్రం శాశ్వత భవనం ఏర్పాటు కొరకు కృషి చేస్తామనీ,అంగన్వాడి కేంద్రంలో స్టోర్ రూమ్ లో ఉన్నటువంటి గుడ్లను బాలామృతం ప్యాకెట్లను పరిశీలించి,అనంతరం చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం నూతనంగా కౌన్సిలర్లుగా ఎన్నికైన 3వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ మరియు 4వ వార్డు కౌన్సిలర్ దొంతి రెడ్డి పద్మకి అంగన్వాడి సెంటర్-12 మరియు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నిర్వాహకురాలు దేవారం సావిత్రి,హెల్త్ డిపార్ట్మెంట్ ఇందిరాల రామకృష్ణ,ఏ.స్కూల్ టీచర్ ఆశా కార్యకర్తలు డి.సబిత,వినోద,సీత,మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేయూత అందిస్తుంది





- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 1**

ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అలీప్ సంస్థ ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో రాంప్ ప్రాజెక్టు క్రింద స్వయం సహాయక సంఘాలు, స్టార్టప్ లను ఎం ఎస్ ఎం ఈ లుగా మార్చి అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళల సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మహిళలకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు వివిధ వ్యాపారాలు చేసేందుకు గాను రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబ పోషణకు కృషి చేయాలని తెలిపారు. ఎంచుకున్న రంగంలో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి కొరకు చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు విద్యార్థుల దుస్తుల తయారీకి అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో అందించారని తెలిపారు. ఎం ఎస్ ఎం ఈ కార్యక్రమంలో భాగంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహకంలో భాగంగా రాంప్ పథకంలో ఎం ఎస్ ఎం ఈ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, అలీప్ సంయుక్తంగా రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వావలంబన కృషి చేస్తున్నాయని తెలిపారు. 1 వేయి 500 స్వయం సహాయక సంఘాల మహిళలు, మహిళల నేతృత్వంలో ఉన్న 500 అంకుర సంస్థల అభ్యున్నతి సాధించాలనే సంకల్పంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్, నైపుణ్యాభివృద్ధి శిక్షణ 15 రోజుల పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలి

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

**(కవ్వాల సురేందర్ ప్రజాతీర్పు వేములవాడ) ఏప్రిల్ 01**

జర్నలిస్టులు తమ హక్కు లను సాధించుకునేందుకు ఐక్యంగా పోరాటాలు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవ స్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. బుధవారం సిరిసిల్ల జిల్లా వేములవాడలోని మున్నూరుకాపు భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ వేములవాడ నియోజకవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా జర్నలిస్టులకు కనీసం అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం విస్మరించిందని, ఈ ప్రభుత్వం కూడా రెండేళ్లుగా సమస్యలు పరిష్కరించకుండా తీవ్ర వివక్ష చూపుతుందని అన్నారు. పాలకుల నిర్లక్ష్య వైఖరి పట్ల రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా జర్నలిస్టులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇండ్లు ఇండ్లస్థలాలు, హెల్త్ కార్డులు, పెన్షన్ వంటి డిమాండ్ల సాధనకై జర్నలిస్టులు పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కుడితాడు బాపురావు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కులు, సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పెరుక రవి అధ్యక్షత వహించగా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, వేములవాడ కన్వీనర్ బిక్షపతి, కొప్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### వేములవాడ కమిటీ ఎన్నిక

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వేములవాడ నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్ష పదవికి కొప్పుల ప్రసాద్, బొప్ప బిక్షపతి పోటీ పడగా జరిగిన రహస్య బ్యాలెట్ ఓటింగ్ లో అధ్యక్షునిగా బొప్ప బిక్షపతి (ప్రజా జ్యోతి) గెలుపొందారు.

కార్యదర్శిగా గొల్లపల్లి వేణు (ఇంద్రప్రభ), ఉపాధ్యక్షులుగా కవ్వాల సురేందర్ (ప్రజాతీర్పు), కోశాధికారిగా సాహెద్ పాషా, జాయింట్ సెక్రెటరీలుగా ఏం సంజీవ్, చింతల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా నడిగట్ల మధు, చక్రహరి దేవేందర్ రాజ, నడికట్ల బిక్షపతి, బోడ్ల భరత్ బాబు, కొమురవెల్లి మునిష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను, ఎన్నికైన వేములవాడ కమిటీ నాయకులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.



## నల్లగొండలో 11న జరిగే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**(వకులాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 1**

తిమ్మాపూర్ మండలం పర్లపల్లి మండలం నల్లగొండ శ్రీ సీతారామ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రాంగణంలో11న తలపెట్టిన హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సమ్మేళన సమితి అధ్యక్షులు బోనాల మోహన్, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. 11న జరిగే కార్యక్రమం కోసం హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ నిర్వహణ సమితి బాధ్యులు బుధవారం ప్రముఖులను కలిసి ఆహ్వానించారు. ఆ దిశలో మొగిలిపాలెం గ్రామ వాస్తవ్యులు డాక్టర్ సముద్రాల శ్రీనివాస్ ను ఆర్థోపెడిక్ సర్జన్ (సిద్దిపేట)ను హిందూ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు బోనాల మోహన్ ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ , ఉపాధ్యక్షులు ఎర్రోజు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములవ్వాలి

**సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ ఏప్రిల్ 01 (ప్రజాతీర్పు)**



తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ప్రజలు భాగస్వాములవ్వాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని 20 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించబడతాయని చెప్పారు. ఈ వార్డు సభలలో ప్రభుత్వ పథకాలైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఇందిరమ్మ ఇండ్లు, గృహలక్ష్మి, చేయూత, వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి మొదలైన పథకాల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో లబ్ధిదారుల యొక్క అభిప్రాయాలు సలహాలు స్వీకరించబడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా వార్డులలో అభివృద్ధి చేసిన పనుల గురించి చేయబోయే పనుల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. వార్డులలో ఉన్న సమస్యలు వాటి పరిష్కారానికై కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవడం, వివిధ పథకాల యొక్క లబ్ధిదారుల జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ వార్డు సభలు సంబంధిత కౌన్సిలర్ల ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని ఇందులో జిల్లా కలెక్టర్ చే నియమించబడిన నోడల్ ఆఫీసర్, వార్డు ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, అంగన్ వాడి టీచర్, ఆశా వర్కర్స్, లైన్ డిపార్ట్మెంట్ పాల్గొంటారని తెలియజేశారు. కావున ప్రజలు తమ తమ వార్డులో జరుగుతున్న వార్డు సభలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్దేశిత ప్రణాళిక ప్రకారం సాగాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఏప్రిల్ 1 (ప్రజాతీర్పు)**



జిల్లాలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్దేశిత ప్రణాళిక ప్రకారం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో కొనసాగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రేపటి రోజున గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో గ్రామ, వార్డు సభలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ గ్రామ సభల్లో భాగంగా, ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. వివిధ పథకాల రూపాలలో లబ్ధి పొందిన వారి వివరాలు వెల్లడించాలని చెప్పారు. గ్రామ సభలకు హాజరయ్యే వారికి అవసరమగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున నిర్ణీత సమయంలో గ్రామ సభలను ముగించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో గోవింద్, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామడుగులో ఘనంగా హిందూ సమ్మేళనం

**రామడుగు, ఏప్రిల్ 1 (ప్రజాతీర్పు ప్రతినిధి):**

రామడుగు మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన సమితి సభ్యులు, హనుమాన్ భక్తులు, గ్రామస్తులు కలిసి అంగరంగ వైభవంగా హనుమాన్ ప్రభతో పాదయాత్ర చేపట్టి గ్రామ ప్రధాన వీధులగుండా హనుమాన్ ఆలయం, పోచమ్మ గుడి, శ్రీ మార్కండేయ గుడి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం నుండి శ్రీ విఠలేశ్వర వెంకటేశ్వర ఆలయం వరకు భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు.

అనంతరం శ్రీ విఠలేశ్వర వెంకటేశ్వర ఆలయంలో లక్ష్మీపూర్ హనుమాన్ ఆలయ పూజారి గుడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో భక్తులు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. తదుపరి గోపూజ నిర్వహించి, స్వాములకు బిక్ష కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా బోయినపల్లి శాంతానంద ఆశ్రమ స్వామీజీ ముక్తానంద స్వామి, తెలంగాణ ప్రాంత ప్రచారక్ కట్ట రాజగోపాల్, హిందూ సమ్మేళన సమితి నాయకులు గాజుల స్వప్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సమాజం అనేది వేల సంవత్సరాల సనాతన సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. హిందుత్వం అనేది కేవలం మతపరమైన భావన మాత్రమే కాకుండా, మన సంస్కృతి, జీవన విధానానికి ప్రతిబింబమని తెలిపారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో హిందుత్వం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అలాగే పంచ పరివర్తన అనే భావనను ప్రస్తావిస్తూ సమాజంలో ఐదు ప్రధాన మార్పులు అవసరమని తెలిపారు. వాటిలో వ్యక్తి పరివర్తన (వ్యక్తిగత నీతి, నడవడి మార్పు), కుటుంబ పరివర్తన (కుటుంబ విలువల పరిరక్షణ), సమాజ పరివర్తన



(సమాజంలో ఐక్యత, సేవా భావం పెంపు), పర్యావరణ పరివర్తన (ప్రకృతి పరిరక్షణ), దేశ పరివర్తన (దేశాభివృద్ధికి కట్టుబాటు) ముఖ్యమని వివరించారు. ఈ ఐదు మార్పులు సాధించినప్పుడే సమగ్ర సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యువత తమ సంస్కృతిని కాపాడుతూ ధర్మ మార్గంలో నడవాలని, భవిష్యత్ తరాలకు సనాతన విలువలను అందించాల్సిన బాధ్యత మనందరిదేనని అన్నారు. హనుమాన్ భక్తి ద్వారా ధైర్యం, భక్తి, సేవా భావం పెంపొందుతాయని, ప్రతి ఒక్కరూ ఆ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, హనుమాన్ భక్త బృందం తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అకాల గాలివానతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

- ఏప్రిల్ 10 వరకు సాగునీరు అందేలా కృషి చేస్తాం.
- మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)

**జమ్మికుంట, ఏప్రిల్ 01 (ప్రజాతీర్పు)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో సాగవుతున్న వరి, మొక్కజొన్న పంటలను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాల్లో ఎండిపోతున్న పంటలను చూసి ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్యపై అధికారులతో సంప్రదింపులు మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. జమ్మికుంట పట్టణం పరిసర గ్రామాలకు సాగునీరు అందించే 9ఆర్15 కెనాల్‌ను ఈ ఏడాది ముందే నిలిపివేయడం వల్ల వందలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పొలాలు నెర్రెలు బారుతున్న విషయాన్ని గమనించిన ఆయన, వెంటనే నీటిపారుదల శాఖ స్థానిక డి.ఈ , ఈ.ఈ లతో ఫోన్లో మాట్లాడారు. కనీసం ఏప్రిల్ 10 వరకు కెనాల్ నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు. కలెక్టర్ దృష్టికి సమస్య రైతుల సాగునీటి ఇబ్బందిని స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, వారి ద్వారా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడించి రైతన్నలకు న్యాయం జరిగేలా చూస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. ఇటీవల వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల వీచిన బలమైన ఈదురు గాలులకు వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతినడంపై ఆయన స్పందించారు. పంట నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయ అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, బాధిత రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా శాయశక్తులా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.



## ప్రభుత్వ భూముల అక్రమాలపై విచారణకు డిమాండ్..!

**హుస్నాబాద్, ఏప్రిల్ 01 (ప్రజా తీర్పు)**

హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూములపై అక్రమ పర్మిషన్లు ఇస్తున్నారని భారతీయ కిసాన్ సంఘం డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. మున్సిపల్, టీపీఎస్ అధికారులు ప్రభుత్వ భూములపై పూర్తి సమాచారం లేకుండానే అనుమతులు ఇస్తున్నారని ఆయన తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలోని బురుజు, బంజరు దొడ్డి, రైతు బజారు, పంచాయతీ దొడ్డి భూములపై అనుమానాస్పద రిజిస్ట్రేషన్లు జరిగినట్లు పేర్కొన్నారు. కొన్ని చోట్ల సర్వే నంబర్లు లేకుండానే రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయో వెల్లడించాలని డిమాండ్ చేశారు. భూమిలేని వ్యక్తులకు కూడా రెండు మూడు సర్వే నంబర్లలో పర్మిషన్లు ఇచ్చినట్లు ఆరోపించారు. గ్రామ కంఠంలో ఉన్న పురాతన బురుజు చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి గార్డెన్‌గా మార్చాలని సూచించారు. బురుజు పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములను సర్వేయర్ ద్వారా కొలతలు చేసి మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోవాలని కోరారు. గతంలో బురుజు సమీపంలోని అమ్మవారి గుడి పరిసరాల్లో ఉన్న భూములు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ అయ్యాయని ఆరోపించారు. ఇటీవల ఒక కుల సంఘ భవనానికి హద్దులు నిర్ణయించే సమయంలో కొందరు వ్యక్తులు అక్రమంగా భూములను ఆక్రమించుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు రెవెన్యూ శాఖ ద్వారా ప్రభుత్వ భూముల పూర్తి వివరాలు సేకరించి, వాటి ఆధారంగా మాత్రమే పర్మిషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## పీఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల నుండి గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులకు ఘన సన్మానం

**(కుమారస్వామి, ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 01**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో పీఎం శ్రీ ఎంపీపీఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలకు ఇటీవల ఎంట్రన్స్ పోటీ పరీక్షలు నిర్వహించారు, ఇందులో మా పాఠశాల నుండి 8 మంది విద్యార్థులు ఎంట్రెన్స్ పోటీ పరీక్షలో పాల్గొన్నారు, మొదటి దశలోనే 8 మంది విద్యార్థులకు గాను 8 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికై సీట్లు సాధించి తమ ప్రతిభను చాటారు అని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉందని అందుకు నిదర్శనం పీఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల అని మన పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు అన్ని రకాల సౌకర్యాలు, కిచెన్ గార్డెన్ నుండి వచ్చిన వివిధ రకాల కూరగాయలను మధ్యాహ్న భోజనముకు మంచి పౌష్టికాహారం ఇస్తున్నారని మరియు పాఠాలు సులభంగా అర్థం కావడానికి బోధనోపకరణములు ద్వారా విద్యను అందిస్తున్నారు అని తెలిపారు , గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను ప్రోత్సహించి అభినందించి శాలువాతో ఘనంగా సన్మానం చేసి పరీక్ష ప్యాడ్, పెన్నులను బహుమతులను అందజేశారు, విద్యార్థులు విజయం సాధించడంలో ప్రోత్సహించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన



ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ను మరియు ఉపాధ్యాయులను అభినందించారు. ఎంఈఓ సిరూప నాగభూషణం మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉందని ప్రభుత్వ పాఠశాలలకు మీ విద్యార్థులను బడికి పంపండి అని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు అనంతరం ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రణాళిక బద్ధంగా స్టడీ అవర్స్ చేయించి, హాజరు శాతం పెంచడం, పోటీ పరీక్షలకు పాల్గొనే విధంగా ప్రోత్సహించడం, పరీక్షలు అంటే ఫోబియా, భయం లేకుండా విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు అవగాహన చేయడం ద్వారా గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారు అని తెలిపారు అనంతరం విద్యార్థులకు అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం కూడా మా పాఠశాల నుండి 12 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్ ,మండల విద్యాధికారి సిరూప నాగభూషణం, ఉప సర్పంచ్ ఎనుగంటి జితేందర్ గౌడ్ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సముద్రాల శ్రీలత, జడ్పిహెచ్ఎస్ బీర్పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బాణావత్ స్వరూప, షేక్ రజియా,కె.లలిత, జి. మౌనిక, హరిణి, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని అభినందించారు.



## విద్యార్థులకు ప్రాథమిక విద్య జీవితానికి పునాది లాంటిది

ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు

**సూర్యాపేట, ఏప్రిల్ 01 (ప్రజాతీర్పు)**

హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఐదవ తరగతి పూర్తి చేసి ఆరో తరగతిలో అడుగుపెడుతున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక విద్యను పూర్తి చేసి ఉన్నత విద్యలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు ఈ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పట్టాలను అందజేశారు విద్యార్థులు చిన్ననాటి నుండి క్రమశిక్షణ,శ్రమ లక్ష్యసాధన అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని ప్రిన్సిపాల్ అన్నారు.అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ నాగమల్లేశ్వరి, ఉమామహేశ్వరి, రమణ, గౌసియా,నాగలక్ష్మి,శ్రీ విద్య,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బస్టాండ్ లో పరిశుభ్రత పాటించాలి

బస్ స్టేషన్ మేనేజర్ హరినాయక్

**హుస్నాబాద్ ఏప్రిల్01 (ప్రజాతీర్పు)**



హుస్నాబాద్ బస్టాండ్ కు వచ్చి వెళ్లే ప్రయాణికులు పరిశుభ్రత పాటించాలని స్టేషన్ మేనేజర్ లకావత్ హరి నాయక్ కోరారు. బుధవారం 99 రోజుల ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్న నాయక్ ఆదేశాల మేరకు బస్టాండ్ లో పరిసరాల్లో చెత్తను తొలగించడం, బాత్ రూమ్ లను శుభ్రం చేయడం వంటి పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ మేనేజర్ మాట్లాడుతూ... ప్రయాణికులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. చెత్త వేయడానికి బస్టాండ్ లో ప్రత్యేక డస్ట్ బిన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా బస్టాండ్ లో గార్డెన్ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా



**జమ్మికుంట, ఏప్రిల్ 01 (ప్రజాతీర్పు)**

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ మరియు పీజి కళాశాలలోని టిఎస్ కేసి- ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ నెల 7న మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్, సెల్ సమన్వయకర్త కె. ఉమాకిరణ్ లు తెలిపారు. కళాశాలలో బుధవారం జాబ్ మేళా బ్రోచర్ ను ప్రిన్సిపాల్ ప్రొ. బి.రమేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంతో పాటు చుట్టూ గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగాన్వేషణలో ఉన్న 18 సంవత్సరాల వయస్సు పైబడిన యువతీ యువకులు అలాగే కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో ఎస్ఎస్ సి పాసైన వారి నుండి ఇంటర్, డిగ్రీ, పీజీ, ఫార్మసీ, ఐటిఐ, ఎంబీఏ చేసిన వారికి అవకాశాలు ఉన్నాయన్నారు. కంపెనీలలో వివిధ హోదాలకు గల ఉద్యోగాలకు సంబంధించి నిర్వహస్తున్న ఇంటర్వ్యూలకు యువతీ యువకులు హాజరు కావచ్చని తెలిపారు. ఈ మేళాకు సంబంధించి ఎంపైర్ గ్రూప్, మెడ్ ప్లస్, మెరీనా పేయింట్స్, మహీంద్రా గ్రూప్, విన్సల్, టాటా ఫౌండేషన్ వంటి 13 కంపెనీ ప్రతినిధులు వారికి కావల్సిన సిబ్బందిని నియమించుకోవడానికి వస్తున్నారని తెలిపారు. ఇలాంటి మంచి కంపెనీల్లో ఉద్యోగం చేయాలనుకుంటున్న వారు ఈ మేళాకు హజరై ఉద్యోగావకాశాలు పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్-ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలుకుమార్, అకాడమిక్ కో -ఆర్డినేటర్ డా.కె రాజేంద్రం, డాక్టర్ కే మాధవి, డాక్టర్ రాజకుమార్ , కిరణ్ కుమార్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే సిద్దిపేట పల్లెలకు వలస కార్మికులు..

- మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

**సిద్దిపేట, ఏప్రిల్ 01 (ప్రజాతీర్పు)**



రాష్ట్రంలోనే అత్యధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ సాయం పొందిన నియోజకవర్గం సిద్దిపేట సిద్దిపేటలో ఇప్పటివరకు 12,857 మందికి 41 కోట్ల 13 లక్షల ఆర్థిక సాయం అందజేత. ఈరోజు క్యాంపు కార్యాలయంలో 300 మందికి రూ. 62 లక్షల 88 వేల విలువైన చెక్కుల పంపిణీ. కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని మండుటెండల్లోనూ సిద్దిపేట కాలువల్లో పారుతున్న గోదావరి జలాలు.సిద్దిపేట నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 85,000 ఎకరాల్లో వరి సాగు.ఓకప్పుడు బొంబాయి, దుబాయ్ కి వలసపోయిన సిద్దిపేట.. ఇప్పుడు బీహార్, ఛత్తీస్గఢ్ కూలీలకు ఉపాధి చూపుతోంది.వ్యవసాయంతో పాటు ఐటీ, పారిశ్రామిక రంగాల్లోనూ సిద్దిపేట అభివృద్ధి పరుగు.సిద్దిపేట నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం అందించేందుకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఈరోజు సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈరోజు కూడా 300 మందికి రూ. 62 లక్షల 88 వేల చెక్కులు ఇస్తున్నాం. - దయచేసి ఈ చెక్కులను వెంటనే మీ బ్యాంకులో వేసుకోండి. డేట్ మారితే ఇబ్బంది అవుతుంది కాబట్టి రేపు గాని, ఎల్లుండి గాని డిపాజిట్ చేసుకోండి.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు పాలుగోన్నారు..

# మెదక్ జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ కొరత లేదు

**పౌరసరఫరాల అధికారి నిత్యానంద్**

**మెదక్, ఏప్రిల్ 01 (ప్రజా తీర్పు ):**



మెదక్ జిల్లా లోని 16 గ్యాస్ ఏజెన్సీ లో రోజుకు సగటున 3200 సిలిండర్లు బుకింగ్ అవుతుండగా, వినియోగదారులకు 100% గ్యాస్ డెలివరీ రోజువారీగా కొనసాగుతుంది. కొనసా ప్రస్తుతం న్రా+ డీలర్ల గోదాములలో 3500 సిలిండర్లు అందుబాటులో ఉండగా, అదనంగా 6179 సిలిండర్లు ట్రాన్సిట్లో ఉన్నాయన్నారు. గ్యాస్ కొరతపై పత్రికలలో వచ్చిన ప్రతికూల కథనాలపై స్పందించారు. జిల్లాలో ఎక్కడా గ్యాస్ కొరత లేకుండా సరఫరా జరుగుచున్నది. గ్యాస్ ఏజెన్సీలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయి మరియు వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయబడుచున్నది. అదేవిధంగా, మెదక్ జిల్లా లోని టిఫిన్ సెంటర్స్, రెస్టారెంట్ మరియు ఇతర వాణిజ్య వ్యాపారస్తులు తమ యొక్క షాప్ లలో కమర్షియల్ సిలిండర్స్ మాత్రమే ఉపయోగించాలి. డొమెస్టిక్ సిలిండర్స్ ను ఉపయోగించినట్లయితే వారిపై 6–ఎ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఆందోళన చెందకుండా, అవసరమైన గ్యాస్ను సాధారణ విధానంలోనే పొందవలసిందిగా కోరడమైనది.



## ఏడుపాయల అమ్మవారికి పల్లకి సేవ

**పాపన్నపేట /మెదక్, ఏప్రిల్ 01 (ప్రజా తీర్పు )**

మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి ఆలయంలో ప్రతి పౌర్ణమికి, పల్లకి సేవ ఘనంగా జరుగుతుంది. ఆలయ అర్చకులు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి, భక్తుల జయజయధ్వానాల మధ్య ఆలయ రాజగోపురం మీదుగా పరిసరాల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సేవకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు.



## పెండింగ్ చీటింగ్ కేసులపై సీపీ సమీక్ష - హనుమాన్ జయంతి ర్యాలీకి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**( శరత్ రావు, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 01**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధ్యక్షతన టౌన్ డివిజన్ పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న నేరాల విచారణ పురోగతితో పాటు రేపు జరగనున్న హనుమాన్ జయంతి కార్యక్రమాల భద్రతపై సమగ్రంగా చర్చించారు. ప్రత్యేకంగా చీటింగ్, ఫోర్జరీ కేసుల విచారణలో వేగం పెంచాలని సీపీ ఆదేశించారు. బాధితులకు త్వరగా న్యాయం అందేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, పక్కా ఆధారాలతో కేసులు సిద్ధం చేసి ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలని సూచించారు. హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న బైక్ ర్యాలీకి సంబంధించి ఎటువంటి అపరిస్థితులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట్ల మళ్లింపులు అమలు చేయాలని తెలిపారు. నగరంలో శాంతిభద్రతలు కాపాడేందుకు నిరంతర నిఘా కొనసాగించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అదనపు డీసీపీ వెంకటరమణ, టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్, ఎస్సైలు భాస్కర్ రెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.




## మానవత్వం చాటుకున్న బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ ఏశం నవీన్ యాదవ్

**వంజరపు ఎల్లం, మాసాయిపేట్ ఏప్రిల్ 1 (ప్రజాతీర్పు)**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం మాసాయిపేట మండలం కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్ లేకపోవడంతో చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గమనించి అంగన్వాడీ టీచర్ భూదేవి కు హామీ ఇచ్చి నెరవేర్చుకున్నారు. మాసాయిపేట మండల బీజేపీ పార్టీ జనరల్ సెక్రటరీ ఏశం నవీన్ యాదవ్ వెంటనే స్పందించి, తన వంతు సహాయంగా అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యం మరియు సౌకర్యం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. స్థానిక ప్రజలు మరియు అంగన్వాడీ సిబ్బంది ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జనగణన తొలి విడతలో ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేయాలి

**కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్, ఏప్రిల్ 01 (ప్రజాతీర్పు)**

పకడ్బందీగా జనగణన మొదటి విడతలో చేపట్టే ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తాసిల్దార్లను ఆదేశించారు. బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలోని ఇండ్ల గణన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జన గణన మొదటి దశలో బాగంగా చేపట్టే ఇండ్ల గణన ప్రక్రియ వచ్చే నెల మే 11నుంచి జూన్ 09 వరకు నిర్వహించే ఇండ్ల గణనకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల గణన జాబితా బ్లాక్ లను తయారు చేయడానికి మండలంలోని ఒక రెవెన్యూ గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని గరిష్టంగా 300ఇండ్లు లేదా 800 జనాబా ఉండేటట్లు ఇండ్ల గణన బ్లాక్ లను జవీమీ పోర్టల్ ద్వారా తయారు చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా పటిష్టంగా జనగణన బ్లాకుల రూపకల్పన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు జవీమీ పోర్టల్



నిర్వహణ చేసే ప్రక్రియ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చేసేందుకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, ఎంపీడీవోలు అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ సభలు పండగ వాతావరణంలో నిర్వహించాలి

- కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాలు

**మెదక్, ఏప్రిల్ 01 (ప్రజా తీర్పు )**



ప్రతిమా సింగ్ అధికారులను సూచించారు. నిర్వహించబోయే గ్రామ సభలు, మున్సిపల్ వార్డుల్లో సభల నిర్వహణ పై బుధవారం మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీ ద్వారా సూచనలు ఇచ్చారు. గ్రామ సభలు, మున్సిపల్ సభలు పండగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ సభల్లో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లో టామ్ టామ్ చేయించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ రెండున్నర సంవత్సరాల్లో అనేక అభివృద్ధి పనులను చేపట్టిందని, అదేవిధంగా కొత్తగా మరికొన్ని పతాకాలు చేపట్టబోతుంది. ఈ అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వార ఆయా గ్రామ పంచాయతీలు, వార్డు, మున్సిపాలిటీలో ఈమేరకు అభివృద్ధి పనులు జరిగాయి, ఖర్చు చేసిన నిధులు తదితర విషయాలను గ్రామ సభ సందర్భంగా ప్రజలకు వివరించాలని సూచించారు. కొత్త పథకాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ఇచ్చిన రైతు భరోసా, రుణ మాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందిన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారు, 500 రూపాయలకే సిలిండర్, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు తదితర అన్ని వివరాలతో కూడిన కరదీపికలు తయారు చేయించి గ్రామ సభకు వచ్చే ప్రతి ఒక్కరికి అందజేయాలని సూచించారు. లబ్ధిదారుల పేర్లు సైతం చదివి వినిపించాలని చెప్పారు. ఎవరైనా అర్జీలు ఇచ్చేవారు ఉంటే వాళ్లనుండి దరఖాస్తులు తీసుకునేందుకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అర్జీలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభకు అత్యధికంగా ప్రజలు వచ్చే విధంగా చూడాలని, గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా టెంట్, షామియానా, మంచినీరు, ముఖ్యమంత్రి సందేశం చూసేందుకు టి.వి తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి గ్రామ సభకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. సభ ఉదయం 10 గంటలకు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, సభ ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాలను మినిట్ టు మినిట్ కార్యక్రమాలను వివరించారు. ఈ గూగుల్ మీట్లో అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య,మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.



## గ్రామ సభలు విజయవంతం చేయాలి

**జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానందం గౌడ్**

**మెదక్, ఏప్రిల్ 01 ( ప్రజా తీర్పు):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామాలలో గ్రామసభలను విజయవంతం చేయాలి అని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానందం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలని ,అన్ని గ్రామాలలో ప్రజలు గ్రామసభ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రశాంత్, తహసిల్దార్ సహదేవ్, ఎంపీఓ తిరుపతి, ఏపీఎం గౌరీ శంకర్,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవ' ఛార్జీల పెంపు అదనపు కలెక్టర్ నగేష్

- 10 సంవత్సరాల మీసేవ నిర్వాహకుల కల నెరవేరిన వేళ
- రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్న మీసేవ నిర్వాహకులు

**మెదక్, ఏప్రిల్ 01 (ప్రజా తీర్పు ):**



'మీ సేవ' కేంద్రాల ద్వారా అందించే వివిధ ధ్రువపత్రాలు, ఇతర సేవలకు ప్రభుత్వం ఛార్జీలు పెంచిందని. నేటి నుంచే అవి అమల్లోకి వచ్చాయని 10 సంవత్సరాల మీసేవ నిర్వాహకుల కల నెరవేరిన వేళ అని. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి మీసేవ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మీసేవ చార్జీల పెంపుపై అదనపు కలెక్టర్ నగేష్ బుధవారం కలెక్టరేట్ నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మీసేవ నిర్వాహకుల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని ధరల పెంపు నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకోవడం జరిగిందని అన్నారు. మీసేవ నిర్వాహకులకు ఊరట కలిగించే విషయంగా అభివర్ణించారు. ఇప్పటివరకు రూ. 35గా ఉన్న కనీస ఛార్జీని రూ. 62కి పెంచడం జరిగిందని, ఎ కేటగిరీ సేవలకు రూ. 62 చొప్పున, దీ కేటగిరీ సర్వీసులకు రూ. 80 చొప్పున రుసుమును నిర్ణయించిందన్నారు. దీ–కేటగిరీలో కమ్యూనిటీ, ఇన్కమ్, రెసిడెన్స్, రేషన్ కార్డు, సాదీజ, జుబాా సర్టిఫికెట్, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ తదితర సేవలున్నాయి. 03 తారీకు మెయింటినెన్స్ డే లో భాగంగా మీసేవ కేంద్రాలు ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేయవని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా మీసేవ కార్యకలాపాలు నిర్వహించబడతాయని మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## పారాక్వాట్ గడ్డి మందు అమ్మకాలు జరిపే ఫర్టిలైజర్ దుకాణదారులపై కఠిన చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్

**మెదక్, ఏప్రిల్ 01 (ప్రజా తీర్పు)**



పారాక్వాట్ గడ్డి మందు నిషేధంపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆయన మాట్లాడారు. 01 . 04. 2026 నుండి పారాక్వాట్ గడ్డి మందు మరియు దాని ఉత్పన్నాళు ృ/సుత్రికరణ అమ్మకాలు, నిల్వల పై పై తెలంగాణ ప్రభుత్వం 60 రోజుల వరకు నిషేధం విధిస్తూ +ూ మీూ చీూ. 24 ఉత్తర్వులు జారీ చేసిందనీ, కావున మెదక్ జిల్లా రైతులందరికీ విజ్ఞప్తి చేయడం ఏమనగా పారాక్వాట్ గడ్డి మందు కొనడం మరియు వాడకం చేయరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి పారాక్వాట్ గడ్డి మందు అమ్మిన ఫర్టిలైజర్ దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకోబడుననీ జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓయూలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలు

- విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేసిన ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి..

**(వినోద్, ప్రజాతీర్పు, ఓ యూ) ఏప్రిల్ 1**

ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పుట్టినరోజు వేడుకలను ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఓయూ సోషియాలజీ ప్రొఫెసర్ రామ్ షెఫర్డ్, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోమ భావన గౌడ్, తెలంగాణ బహుజన సంఘం అధ్యక్షులు వేల్పుల సంజయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు



మెటీరియల్ ను పంపిణీ చేశారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కను నాటారు మరియు అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఓయూ అభివృద్ధిలో అడ్లూరి లక్ష్మణ్ పాత్రను కొత్తపల్లి తిరుపతి కొనియాడారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్ర మంలో లక్ష్మణ్, భీమ్ రావు నాయక్, రాజేందర్, చరణ్, అరుణ్, బరిగెల రాజు, చందు, ప్రవీణ్, రమేష్, కరుణాకర్, ప్రణయ్, శ్రీను, మల్లికార్జున్, శేఖర్, నరేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం

- యుద్ధ ప్రాతిపాదికన అధికారులు అంచనాలు సిద్ధం చేయాలి..
- జగిత్యాల జిల్లాలో వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి అడ్లూరి..



**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 01**

జగిత్యాల జిల్లా ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు యుద్ధ ప్రాతిపాదికన అంచనాలు తయారు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం భీమరాజు పల్లి గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంత్రి లక్ష్మణ్ కుమార్ వ్యవసాయ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అకాల వర్షాలకు జగిత్యాల జిల్లాలో 6160 ఎకరాల్లో మామిడి పంట, 1029 ఎకరాల్లో వరి, 1520 ఎకరాల్లో మొక్కజొన్న, 581 ఎకరాల్లో నువ్వు పంటలు దెబ్బ తిన్నట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేశారని మంత్రి తెలిపారు. పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. పెట్టుబడులు పూర్తయి పంట చేతికి వచ్చే సమయంలో ఇలా నష్టపోవడం చాలా బాధాకరమని మంత్రి అన్నారు. అధికారులు నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం వచ్చే విధంగా అంచనాలు రూపొందించి నివేదికను పంపించాలని మంత్రి ఆదేశించారు.



## దశలవారీగా గొల్లపెల్లి మండల కేంద్ర సమస్యల పరిష్కారం..

- గొల్లపెల్లి నల్లగుట్టలో నూతన రేషన్ స్టాక్ పాయింట్ ప్రారంభించిన మంత్రి అడ్లూరి

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 01**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం గొల్లపెల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట ప్రజల సౌకర్యం కోసం నూతన రేషన్ స్టాక్ పాయింట్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నల్లగుట్టలో నూతన రేషన్ షాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి అన్నారు. త్వరలోనే బయోమెట్రిక్ ద్వారా పూర్తిస్థాయి రేషన్ దుకాణం ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజలు సన్న బియ్యం తినాలని ఆలోచనతో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరిగిందని మంత్రి తెలిపారు. గొల్లపెల్లి మండల కేంద్రంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా గొల్లపెల్లిలో యువత కోసం నూతన స్టేడియం నిర్మాణం చేస్తామని, స్మశాన వాటిక రోడ్డు పనులు పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి సర్పంచ్ నీరజ సతీష్ రెడ్డి, ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి, జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, గొల్లపల్లి తహసిల్దార్ ఎండి మాజీదచ, డిప్యూటీ తాసిల్దార్ సుమన్, గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, శంకర్రావుపేట మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ సి ఐ టి యు నిరసనలు

**(దండే భూమన్న ప్రజాతీర్పు మంచిర్యాల ) ఏప్రిల్ 01**

ఏప్రిల్ ఫస్ట్ ఒకటి నుండి బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తే సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మందమర్రి ఏరియాలోని ఏరియాలోని అన్ని గనులపై నల్ల బ్యాడ్జీలతో నల్లజెండాలతో ప్లకార్డులతో నిరసన కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఖఖ 5 గనిపై బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి పాల్గొని మాట్లాడుతూ నూతనంగా తీసుకువచ్చిన లేబర్ కోడుల అమలతో కార్మికులకు, కార్మిక సంఘాలకు ఎటువంటి చట్టపరమైన హక్కులు లేకుండా పోతాయని దీన్ని అన్ని కార్మిక సంఘాలు కార్మికులు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని అవసరమైతే ఢిల్లీలోని రైతుల స్ఫూర్తితో నిరవధిక సమ్మె చేయడానికి అయినా కార్మికులందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేసిన ఇప్పటివరకు లేబర్ కోడ్ లను అమలు చేయమని చెప్పడానికి వెనుకడుగు వేస్తున్నారని, మరోవైపు కేంద్రంలో లేబర్ కోడులను వ్యతిరేకిస్తున్నామని చెబుతూ ద్వంద్వ వైఖరి విధానాన్ని అవలంబిస్తున్నారని దీనిపై ఐ ఎన్ టి యు సి నాయకులు వారి ప్రభుత్వం చేత లేబర్ కోడలను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించేలా చూడాలన్నారు. కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడులను ఈరోజు నుండి అమలు చేస్తుంటే కొన్ని కార్మిక సంఘాలు దానిపై మాట్లాడడానికి సైతం వెనుకడుగు వేస్తున్న విధానాలు సరైనది కావన్నారు. ఈ కార్యక్రమంలో గని పిట్ సెక్రటరీ ఆదర్శ్, మైనింగ్ ఇంచార్జ్ బండారి.తిరుపతి, దొండ.నవీన్, రాజు,సీనియర్ నాయకులు అలవాల సంజీవ్, కాసిపేట 2 గని పై డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి.రాజేందర్, బుద్ధ.సురేష్, ధనిశెట్టి సురేష్ వర్క్ షాపులో భేతి.భరత్ సివిల్ డిపార్ట్మెంట్లో బి.కుమారస్వామి కాసిపేట 1వ గారిపై నాగవల్లి.శ్రీధర్ దెబ్బటి.శ్రీనివాస్,నామాన్ని.సురేష్ శాంతి ఖని గనిపై రేగుల.శ్రీనివాస్ జడల.ప్రవీణ్ లు మరియు ఆయా గనుల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీరామ కాలనీలో చలివేంద్రం ప్రారంభించిన మాజీ వార్డ్ మెంబర్ దూడల సుధాకర్ గౌడ్

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 1**

జల్ పల్లి సర్కిల్.17 శ్రీరామ కాలనీ ప్రభుత్వ పాఠశాల సమీపంలో చలివేంద్రాన్ని దూడల సుధాకర్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు.వేసవి కాలంలో పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ,వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సమాజ సేవలో ముఖ్యమైన భాగమని అన్నారు.దాహంతో ఇబ్బంది పడుతున్న వారికి నీరు అందించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడినట్టే అవుతుందని పేర్కొన్నారు.ముఖ్యంగా విద్యార్థులు,ప్రయాణికులు,కార్మికులు ఈ చలివేంద్రం ద్వారా ప్రయోజనం పొందుతారని తెలిపారు.ప్రజలు కూడా ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆయన పిలుపునిచ్చారు.గ్రామంలో సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్,జీతూ,శ్రీను మరియు ఇతర స్థానిక ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కుర్తివాడలో శ్రీ పోచమ్మ తల్లి జాతర ఆహ్వానం...

**పాపన్నపేట /మెదక్, ఏప్రిల్ 01 ( ప్రజా తీర్పు):**


శ్రీమత్త పోచమ్మ జాతర మూడు రోజులపాటు ఘనంగా జరుగుతుంది కావున భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలి. 02-04-2026 గురువారం నాడు సాయంత్రం డప్పు సప్పులతో బండ్లు తిరుగుట. ఒడిబియ్యం నైవేద్యం సమర్పించుట. 3-4-2026 శుక్రవారం రోజున అమ్మవారికి బోనాల ఊరేగింపు పోతరాజుల ఆట పాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించడం. 4-4-2026 శనివారం రోజున ఉదయం 4:30 గంటలకు రథోత్సవం ఉంటుంది. కావున ప్రజలు అందరూ పాల్గొని జాతర విజయవంతంగా చేయగలరు.




## 24 గంటల నిరవధిక దీక్ష గోడ ప్రతులు విడుదల

**(దండే భూమన్న ప్రజాతీర్పు మంచిర్యాల) ఏప్రిల్ 01**

మంచిర్యాల పట్టణంలోని బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్ లో ఈనెల ఏడో తేదీన తలపెట్టిన 24 గంటల నిరవధిక దీక్ష గోడ ప్రతులను జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో విడుదల చేస్తూ నాయకులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ దేశాన్ని అత్యధిక సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ కావచ్చు ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బీసీల ఏ ఒక్క డిమాండ్ పరిష్కరించిన పాపాన పోలేదు ఇప్పటికైనా బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రెండు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లాలో ఉన్న బీసీ కులాలు బీసీ వాదులు ఈ యొక్క దీక్షకు సంఘీభావం తెలిపి విజయవంతం చేయాలని బీసీ సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ,వేముల అశోక్,మంచెర్ల సదానందం,చెలిమెల అంజయ్య,రామగిరి రాజన్న చారి తదితరులు పాల్గొన్నారు.



## ఏంటీ మేడమ్ మీరు.. మీనా ఎంతవరకు చదువుకుందో తెలుసా.. ? అసలు విషయం చెప్పిన హీరోయిన్.

హీరోయిన్ మీనా గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. బాలనటిగా కెరీర్ ప్రారంభించిన మీనా.. ఇప్పటివరకు ఎన్నో సినిమాల్లో నటించి తనదైన ముద్ర వేసింది. ఇంతకీ మీనా ఎంత వరకు చదువుకుందో తెలుసా..? నటి మీనా తన కెరీర్, వ్యక్తిగత విషయాలపై ఆసక్తికరమైన అంశాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. తాను





కేవలం 8వ తరగతి వరకే చదువుకున్నానని ఆమె వెల్లడించారు. మీనా తన కెరీర్‌లో చేసిన పాత్రల గురించి మాట్లాడుతూ, అవి ఎక్కువగా "గ్లిజరిన్ క్యారెక్టర్స్" అని, "పెర్ఫార్మెన్స్ ఓరియంటెడ్" పాత్రలని అంగీకరించారు. సావిత్రిగారి నుంచి శ్రీదేవిగారి వరకు అందరి సినిమాలు చూసి, వారందరి నుంచి కొంత స్ఫూర్తిని పొందినా, ఎప్పుడూ ఎవరినీ అనుకరించడానికి ప్రయత్నించలేదని, తనదైన శైలిని ఏర్పరచుకున్నానని మీనా తెలిపారు. ఇతరులు చేసినవి బాగున్నాయని అనిపించినా, వాటిని తనదైన శైలిలో ప్రదర్శించేదానినని ఆమె చెప్పారు. హిందీ చిత్రసీమలో కొనసాగకపోవడంపై మీనా వివరణ ఇచ్చారు. ఆమె తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నానని, ఒకేసారి రెండు, మూడు షిఫ్టుల్లో పనిచేయడం వల్ల నిద్రపోవడానికి కూడా సమయం ఉండేది కాదని పేర్కొన్నారు. దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో అద్భుతమైన అవకాశాలు వస్తున్నప్పుడు, వాటిని వదులుకొని బాలీవుడ్‌కు వెళ్లడం సరికాదని తాను భావించానని చెప్పారు. బాలీవుడ్‌లో సినిమాలు పూర్తి చేయడానికి చాలా ఎక్కువ సమయం పడుతుందని, ఇక్కడి చిత్ర పరిశ్రమకు ఉన్నంత క్రమశిక్షణ అక్కడ ఉండదని తాను విన్నానని మీనా అన్నారు. "ఒక సినిమాలో చేయడం, ఇక్కడ నాలుగు సినిమాలు చేయడం" ఒకటే అవుతుందని అప్పట్లో తనకు చెప్పారని మీనా గుర్తు చేసుకున్నారు.

## ఢిల్లీ బోణీ.. లక్నోపై ఘన విజయం



ఐపీఎల్‌లో ఢిల్లీ బోణీ కొట్టింది. బుధవారం లక్నోతో జరిగిన పోరులో ఢిల్లీ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. లక్నో నిర్దేశించిన 142 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ 17.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేసింది. సమీర్ రిజ్వి(47 బంతుల్లో 70 నాటౌట్, 5ఫోర్లు, 4సిక్స్‌లు) అజేయ అర్ధసెంచరీతో అదరగొట్టగా, స్టబ్స్(32 బంతుల్లో 39 నాటౌట్) సాధికారిక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ప్రిన్స్ యాదవ్(2/20) రెండు వికెట్లు తీశాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో.. క్యాపిటల్స్ బౌలర్ల ధాటికి 18.4 ఓవర్లలో 141 రన్స్‌కే కుప్పకూలింది. అబ్దుల్ సమద్ (25 బంతుల్లో 36, 3 ఫోర్లు, 1 సిక్స్), మిచెల్ మార్ష్ (28 బంతుల్లో 35, 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) మినహా మిగిలినవారంతా విఫలమయ్యారు. ఢిల్లీ బౌలర్లలో ఎంగిడి (3/27), నటరాజన్ (3/29) తలా మూడు వికెట్లు పడగొట్టగా స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ (2/31) రెండు వికెట్లు తీశాడు. బౌలర్లకు సహకరించే లక్నో పిచ్‌పై టాస్ గెలవగానే అక్షర్ మరో ఆలోచన లేకుండా బౌలింగ్ ఎంచుకోగా అతడి నిర్ణయాన్ని సరైనదే అని నిరూపిస్తూ క్యాపిటల్స్ బౌలర్లు ఆరంభం నుంచే కట్టుదిట్టంగా బంతులేశారు. గత సీజన్‌లో మార్ష్‌కు అండగా రాణించిన ఓపెనర్ మార్క్‌క్రమ్ కాదని బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకొచ్చిన కెప్టెన్ రిషభ్ పంత్ (7).. రెండో ఓవర్లోనే దురదృష్టవశాత్తూ రనౌట్ అయ్యాడు. అక్షర్ వేసిన పవర్ ప్లే ఆఖరి ఓవర్లో లాంగాన్ మీదుగా సిక్స్ కొట్టిన మార్క్రమ్ (11) తర్వాతి బంతికే క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. తర్వాత నటరాజన్.. బదోనిని ఔట్ చేయగా ఎంగిడి, ప్రమాదకర పూరన్ (8)ను బౌల్డ్ చేశాడు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020